జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 28 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :225 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయనం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# మరో ఘోరం



- పల్నాడులో ఆటోను ఢీకొట్టిన బస్సు.. ఏడుగురు మృతి
- పుట్టిన రోజు వేడుకలకు ఆటోలో వెళ్లి వస్తున్న
- ఒకే గ్రామానికి చెందిన 15 మంది
- చిలకలూరిపేటలో ఢీకొట్టిన ప్రైవేటు బస్సు
- మృతుల్లో ఆరుగురు మహిళలు..
- నలుగురు చిన్నారులు సహా 8 మందికి గాయాలు
- బాధితులంతా ఒకే గ్రామానికి చెందిన బంధువులు



ఎస్‌సీఓ సదస్సుకు
## ప్రధాని మోదీ

- పుతిన్‌తో కీలక భేటీ
- భారత్, రష్యా సంబంధాలపై చర్చ
- నాలుగు రోజుల పాటు రెండు దేశాల్లో పర్యటించనున్న ప్రధాని మోదీ
- బిష్కెక్‌లో 26వ షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు

## అందరినీ క్షేమంగా తేవడమే
# మన ప్రాధాన్యం

- కేంద్రం, ఎంబసీలతో టచ్‌లో ఉండండి: బాబు
- మానస సరోవర్ యాత్రకు వెళ్లి అక్కడ చిక్కుకున్న ప్రతి ఒక్కరి క్షేమం కోసం అన్ని మార్గాల్లో సమన్వయం చేయాలి
- ఆచూకీ తెలియని వారి వివరాలను నిరంతరం ట్రాక్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి
- కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు



**అమరావతి**

నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ వాసుల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. మానస సరోవర్ యాత్రకు వెళ్లి అక్కడ చిక్కుకున్న ప్రతి ఒక్కరి క్షేమం కోసం అన్ని మార్గాల్లో సమన్వయం చేయాలని గురువారం అధికారులను ఆదేశించారు. ఆచూకీ తెలియని వారి వివరాలను నిరంతరం ట్రాక్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వంతో, భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలన్నారు. రహదారి, విమాన మార్గాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షితంగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ఏపీ వాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు - మిగతా3లో



## రూ.1,430 కోట్లతో అభివృద్ధి పనులు

- రూ.596 కోట్లతో లైబ్రరీ
- కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు అనుమతులు
- సచివాలయంలో 65వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 65వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో వివిధ పరిపాలన అనుమతులకు ఆమోదం లభించింది. రూ.596 కోట్లతో లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి, మొత్తం రూ.1,430 కోట్లతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎల్‌పీఎస్ రోడ్లను సీసీకి బదులుగా బీటీ రోడ్లుగా నిర్మించేందుకు, 29 గ్రామాల లేఅవుట్ రోడ్లను బీటీగా అభివృద్ధి చేసేందుకు ఆమోదం లభించినట్లు వివరించారు. అమరావతి నుంచి మంగళగిరికి తాగునీరు అందించేందుకు - మిగతా3లో



# వెలుగుల వెలిగొండ

- నెరవేరనున్న 30 ఏళ్ల కల.. కరువు నేలకు కృష్ణమ్మ
- ఈ నెల 31న ప్రాజెక్టు జాతికి అంకితం
- తీరనున్న మార్కాపురం జిల్లావాసుల కష్టాలు
- ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకూ లబ్ధి
- కరువు కాటకాలు, ఫ్లోరైడ్ సమస్యలకు చెక్
- అంచనా వ్యయం 10,200 కోట్లు
- సామర్థ్యం 53.85 టీఎంసీలు
- మొత్తం 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు
- 23 లక్షల మందికి తాగునీరు సరఫరా
- 1996లో నాటి సీఎం చంద్రబాబు భూమిపూజ
- ఇప్పుడు ప్రారంభించేదీ ఆయనే
- ప్రాజెక్టు పనులను అపహాస్యం చేసిన వైసీపీ
- జగన్ పాలనలో 140 కోట్ల బిల్లులు పెండింగ్
- పైగా జాతికి అంకితం అంటూ మోసం



**అమరావతి**

మూడు దశాబ్దాల కల నెరవేరబోతోంది. కరువు నేలపై కృష్ణమ్మ పరవళ్లు తొక్కే సమయం ఆసన్నమైంది. తమ జీవితాల్లో వెలుగులు నింపే వెలిగొండ ప్రాజెక్టు ఇప్పుడు ప్రారంభానికి సిద్ధం కావడంతో ప్రజల ఆనందానికి అవధుల్లేకుండా పోతోంది. ఇంతటి బృహత్తర ప్రాజెక్టు పూర్తి కావడానికి కారకుడు నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు కావడం విశేషం. 1996లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అప్పటి సీఎం చంద్రబాబు.. ఈ నెల 31న జాతికి అంకితం చేయనున్నారు. ప్రాజెక్టు తొలిదశ పనులు పూర్తి కావడంతో కృష్ణమ్మ నీళ్లు నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు తెచ్చే శుభ ఘడియల కోసం ప్రజానీకం ఎదురుచూస్తోంది. ప్రకాశం, మార్కాపురం, - మిగతా3లో



భారత అథ్లెట్ల నుంచి
## నేను ఎంతో స్ఫూర్తి పొందా

- 2036 ఒలింపిక్స్‌కు సిద్ధమవ్వాలి: మోదీ
- డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడటంలో క్రీడల పాత్ర కీలకమని వ్యాఖ్య
- 2036 ఒలింపిక్స్ కోసం ఇప్పటి నుంచే అథ్లెట్లను సిద్ధం చేయాలని పిలుపు

# నేపాల్ వరద విధ్వంసం

- 359కి చేరిన మృతుల సంఖ్య
- 288 మంది భారతీయులు గల్లంతు
- నేపాల్ వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు తెలిపిన విదేశాంగ శాఖ
- టిబెట్‌లోని మరో 200 మంది భారతీయులు భారత్ సాయం కోరినట్లు వెల్లడి
- 359 మంది మృతి

**హైదరాబాద్**

నేపాల్‌లో ఆకస్మిక వరదల్లో మృతిచెందిన వారి సంఖ్య గంటగంటకూ పెరుగుతోంది. మృతుల సంఖ్య 359 దాటినట్లు నేపాల్ పోలీసులు ప్రకటించారు. 910 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో 288 మంది భారత పర్యటకులు ఉన్నారు. ఉప్పెనలా వరద, బురద ముంచెత్తడంతో వేలాది ఇళ్లు, పలు వంతెనలు నామరూపాల్లేకుండా పోయాయి. అనేక చోట్ల భారీ ఎత్తున బురద మేట వేసింది. సమాచార వ్యవస్థ దెబ్బతినడంతో - మిగతా3లో

## పంచదార్ల కొండపైతవ్వకాలు బంద్!



- నో మైనింగ్ జోన్‌గా ప్రకటించిన ప్రభుత్వం
- ఆలయాల పరిరక్షణకు నిర్ణయం
- ఇప్పటికే ఇచ్చిన గ్రావెల్ లీజులు పనిచేయవు
- భవిష్యత్‌లోనూ అనుమతులివ్వరు
- ఉత్తర్వులు జారీచేసిన గనుల శాఖ

# ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ కీలక ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లో మోదీ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగే 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్షించనున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు బిష్కెక్ నగరంలో ఎస్‌సీవో సదస్సుకు మోదీ హాజరవుతారు. చివరి రోజు ఆయన ప్లీనరీలో ప్రసంగిస్తారు. ఆరో 'వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవ వేడుకల్లోనూ ఇతర ఎస్‌సీవో దేశాల నేతలతో కలిసి మోదీ పాల్గొంటారు. కిర్గిజ్‌స్థాన్ పర్యటనకు ముందు 29, 30 తేదీల్లో మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తారు. పుతిన్?తో జరిగే భేటీలో భారత్?- రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య సహకారం, పరస్పర ప్రయోజనాలు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై నేతలు సమీక్ష నిర్వహించినున్నట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ తెలిపారు. అలాగే ఇతర దేశాల నేతలతోనూ మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఆయా నేతల సమయానుకూలత, అందుబాటును బట్టి సమావేశాల షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు.



**ముందుగా ఉజ్బెకిస్థాన్‌కు మోదీ**

కిర్గిజిస్థాన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఆగస్టు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్‌కు వెళ్లనున్నారు. ఇది ఉజ్బెకిస్థాన్‌లో మోదీకి నాలుగో పర్యటన కాగా, ద్వైపాక్షిక పర్యటనగా రెండోసారి వెళ్లడం. తాష్కెంట్‌లో మిర్జియోయెవ్‌తో మోదీ ప్రతినిధి స్థాయి చర్చలు నిర్వహించనున్నారు. భారత్–ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరు నేతలు చర్చించనున్నారు.

**దాదాపు 100 కోట్ల డాలర్ల వాణిజ్యం, పెట్టుబడులు**

భారత్–ఉజ్బెకిస్థాన్ మధ్య ఆర్థిక సంబంధాలు క్రమంగా విస్తరిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విలువ కలిపి దాదాపు 100 కోట్ల డాలర్లకు చేరినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. కీలక ఖనిజాలు, ఔషధాలు, విద్య, సమాచార సాంకేతికత, ఆరోగ్య రంగాల్లో ఇరు దేశాలు సహకరిస్తున్నాయి. ఉజ్బెకిస్థాన్‌లో ప్రస్తుతం 16 వేలకు పైగా భారతీయ విద్యార్థులు చదువుతున్నారని అధికారులు తెలిపారు. అక్కడ నాలుగు భారతీయ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు కూడా ఉన్నాయి. ఔషధాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, వినోద పార్కులు, విద్య తదితర రంగాల్లో భారతీయ పెట్టుబడులు ఉన్నాయి.

**'వికసిత్ భారత్–2047'పై చర్చ**

మోదీ, మిర్జియోయెవ్ సమావేశంలో భారత్ ప్రతిపాదిస్తున్న 'వికసిత్ భారత్–2047', ఉజ్బెకిస్థాన్ అభివృద్ధి లక్ష్యం 'ఉజ్బెకిస్థాన్–2030' మధ్య సహకారానికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, కీలక ఖనిజాలు, ఆరోగ్య రంగం, విద్య, అంతరిక్షం, సాంకేతికత, సంస్కృతి, వ్యాపార సంబంధాలు వంటి కొత్త రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు దృష్టి సారించనున్నాయి. తాష్కెంట్‌లో శాస్త్రి మెమోరియల్, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు మోదీ గౌరవార్థం ఏర్పాటు చేసే విందులోనూ ప్రధాని పాల్గొంటారు. ఎస్‌సీఓలో ప్రస్తుతం 10 సభ్య దేశాలు ఉన్నాయి. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కోవడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. కాలక్రమేణా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీ, సాంకేతికత తదితర రంగాలకు కూడా సహకారం విస్తరించింది.

# భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా

యువతను పాడుచేస్తున్న డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడటంలో క్రీడలు ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. క్రీడలు జీవితాలను ఎలా మార్చగలవో చెప్పడానికి మన పారా అథ్లెట్లు ఒక ఉదాహరణ అని, వారి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. క్రీడల పట్ల తన దృక్పథం కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని, దేశ నిర్మాణ ప్రక్రియలో వాటిని ఒక అంతర్భాగంగా మార్చడమేనని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్?లో మోదీ వర్చువల్?గా పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది క్రీడాకారులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



"ఒలింపిక్స్‌లో అనేక రకాల క్రీడలు ఉంటాయి. కానీ భారతీయ జట్లు వాటిలో కనీసం సగం విభాగాల్లో కూడా పాల్గొనడంలేదు. ఇదొక చేదు నిజం. ఎందుకంటే, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడా విభాగాలలో భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే పాల్గొంది. మొత్తం పతకాల సంఖ్యలో గణనీయమైన భాగానికి మనం పోటీనే పడటం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం కనీసం వాటిలో పాల్గొనడం కూడా లేదు. పతకాల సంఖ్యను పెంచుకోవాలంటే సంబంధిత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి. ఇటీవల నిర్వహించిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్?కు పతకాలు తెచ్చిపెట్టే బ్యాడ్మింటన్, హాకీ, క్రికెట్, రెజ్లింగ్ వంటివి లేకపోవడం ఈ సమస్య మరింత స్పష్టంగా కనిపించింది. మొత్తం 10 క్రీడలకు గాను ఆరు పారా–క్రీడా ఈవెంట్లలో మాత్రమే భారత్ పాల్గొంది. అయినప్పటికీ, 13 స్వర్ణాలు, 17 రజతాలు, తొమ్మిది కాంస్య పతకాలతో పాయింట్ల పట్టికలో భారత్? నాలుగో స్థానంలో నిలిచింది."

**'యువ ప్రతిభను గుర్తించాలి'**


ఆరోగ్యకరమైన సమాజానికి క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని, అయితే, మైదానంలోకి అడుగుపెట్టకుండా ఆ స్ఫూర్తిని అలవర్చుకోవడం చాలా కష్టమని మోదీ అన్నారు. విజేతలుగా ఎలా నిలవాలో నేర్పడమే కాకుండా, మంచి పోటీదారులుగా ఎలా ఎదగాలో క్రీడల నుంచి నేర్చుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్ కోసం ఇప్పటి నుంచే అథ్లెట్లను సిద్ధం చేయాలని మోదీ పిలుపునిచ్చారు. గతంలో నిర్వహించిన ఒలింపిక్స్ పోటీల్లో భారత్? నుంచి చాలా తక్కువ జట్లు పాల్గొన్నారని చెప్పారు. "2036 ఒలింపిక్స్ భారతదేశంలోనే జరగాలని మేం నిర్ణయించుకున్నాం. ఈ నేపథ్యంలో వివిధ క్రీడాంశాలపై భారత్? దృష్టి సారించాల్సిన అవకాశం ఉంది. 2036 ఒలింపిక్స్ సన్నద్ధతలో భాగంగా, ముఖ్యంగా ప్రస్తుతం ఐదు, 10 లేదా 15 ఏళ్ల వయస్సు ఉన్న యువ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతి గ్రామం, నగరం, పాఠశాలలో ప్రతిభాన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం" అని మోదీ తెలిపారు.

**'వారికి ప్రభుత్వ మద్దతు ఉంటుంది'**

అయితే, క్రీడల్లో పాల్గొనేందుకు అభ్యర్థులకు అవసరమైన మద్దతును ప్రభుత్వం తప్పక అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు. 21వ శతాబ్దపు ఆధునిక క్రీడా వ్యవస్థను (ఎకోసిస్టమ్) రూపొందించడానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆ దిశగా క్రీడా విశ్వవిద్యాలయాల నుంచి ఆధునిక శిక్షణా కేంద్రాల వరకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి తాను చేసిన ప్రసంగాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రసంగంలో భారతదేశ క్రీడా భవిష్యత్తుపై తన దార్శనికతను వివరించారు. దేశ క్రీడా బలాన్ని యువ శక్తితో మేళవించి, దానిని దేశ నిర్మాణానికి మళ్లించడమే ప్రధాన లక్ష్యమని మోదీ పేర్కొన్నారు.

# 400 మందితో భారత్‌కు జిన్‌పింగ్

**న్యూఢిల్లీ :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వచ్చే నెల 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 400 మంది అధికారుల భారీ ప్రతినిధి బృందంతో ఆయన రానున్నట్లు సమాచారం. 2020 నాటి సరిహద్దు వివాదాల తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా.. ఇది ఓ కీలక పరిణామంగా మారనుంది. అదే సమయంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సరిహద్దు చర్చల నిమిత్తం బీజింగ్‌లో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.బ్రిక్స్ సదస్సు కోసం షీ జిన్‌పింగ్ వెంట దాదాపు 400 మంది సభ్యులతో కూడిన భారీ ప్రతినిధి బృందం భారత్‌కు రానున్నట్లు సమాచారం. 2019 నాటి పర్యటనతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. ప్రస్తుతం చైనా అధికారులు ఢిల్లీలో హోటళ్ల కేటాయింపులు, భద్రతా ప్రోటోకాల్‌లను ఆఖరి దశలో సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. సదస్సు కేవలం బ్రిక్స్ ఎజెండా కోసమే కాకుండా భారత్–చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ సంకేతంగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవైపు షీ జిన్‌పింగ్ రాకపై సన్నాహాలు జరుగుతుండగానే.. మరోవైపు భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సోమవారం చైనా రాజధాని బీజింగ్‌కు చేరుకున్నారు. రెండు



రోజుల పర్యటన నిమిత్తం వెళ్లిన డోభాల్.. మంగళవారం జరిగే రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో పాల్గొని సుదీర్ఘ సరిహద్దు వివాదాలపై చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చైనా విదేశాంగ మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు వాంగ్ ఈ తో కూడా ఆయన ద్వైపాక్షిక సమావేశం కానున్నారుభారత్–చైనా మధ్య హిమాలయ ప్రాంతంలో 3,800 కిలో మీటర్ల మేర సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 2020లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణల్లో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఇరు దేశాల మధ్య శాంతి వాతావరణం పూర్తిగా దెబ్బతింది. ఆ తర్వాత నాలుగేళ్ల మిలిటరీ సైనిక చర్చల ఫలితంగా 2024 అక్టోబర్ నాటికి ఒప్పందం కుదిరింది. అయితే జూలై చివర్లో సరిహద్దు వద్ద మళ్లీ సైనికులు ఎదురెదురుపడటంతో.. సరిహద్దుల్లో పూర్తి శాంతి పునరుద్ధరణే దౌత్య సంబంధాలకు ప్రాతిపదిక అని భారత్ ఇటీవల స్పష్టం చేసింది.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠినమైన వాణిజ్య విధానాల నేపథ్యంలో.. భారత్, చైనా రెండూ బ్రిక్స్ వేదికగా పరస్పర సహకారాన్ని పెంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. షీ జిన్‌పింగ్ చివరి పర్యటన నిర్ణయం ఇంకా పూర్తిగా ఖరారు కావాల్సి ఉన్నప్పటికీ.. బీజింగ్ మాత్రం భారత్ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

## 'ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్యనే మరో 25 ఏళ్లు పాటు కొనసాగించాలి' -డీలిమిటేషన్‌పై మోదీకి ఖర్గే లేఖ



దేశ రాజకీయాల్లో కీలకమైన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రతిపాదనలను అన్ని రాజకీయ పార్టీలతో పంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ప్రస్తుత లోక్?సభలోని సభ్యుల సంఖ్యను 25 ఏళ్ల పాటు యథాతథంగా ఉంచాలని డిమాండ్ చేశారు. 'లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా ఉంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాల సంఖ్యను మరో 25 ఏళ్లపాటు కొనసాగించాలి. అంతేకాకుండా రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యలోనూ మరో 25 ఏళ్లపాటు మార్పులు చేయకూడదు. దీంతో పాటు 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ అమలు చేయాలి. డీలిమిటేషన్‌తో పాటు మహిళా రిజర్వేషన్ అంశం కూడా దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యమున్న అంశం. ప్రభుత్వం వద్ద ఉన్న డీలిమిటేషన్ ప్రతిపాదనలను అన్ని పార్టీలతో చర్చించాలి. వాటిని అధ్యయనం చేసేందుకు రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన సమయం ఇవ్వాలి' అని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. జులై 16న కూడా ఇదే అంశంపై ప్రధానికి లేఖ రాసినట్లు ఖర్గే గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని అప్పుడే కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పుడు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి టీవీ ఇంటర్వ్యూలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉందని చెప్పడంతో మరోసారి ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. డీలిమిటేషన్ వంటి కీలకమైన అంశంపై కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా విస్తృతంగా చర్చించాలని ఖర్గే కోరారు. ఈ విషయంలో ఏకాభిప్రాయం కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని అన్నారు. ఏప్రిల్ 16, 17 తేదీల్లో చేసినట్లుగా మరోసారి ఈ ప్రక్రియను బుల్డోజ్ చేయడానికి ప్రయత్నించవద్దని ప్రధాని మోదీని ఉద్దేశించి ఖర్గే వ్యాఖ్యానించారు.

**మహిళా రిజర్వేషన్‌పైనా కాంగ్రెస్ పట్టుబట్టు**

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్? కల్పించాలన్న అంశాన్ని కాంగ్రెస్? గతంలోనూ ప్రస్తావించింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ డిమాండ్లను పునరుద్ఘాటించాయి. డీలిమిటేషన్?కు సంబంధించిన అంశాలతో ముడిపెట్టి మహిళ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలన్న ప్రధాని విజ్ఞప్తిని కాంగ్రెస్ గతంలో విమర్శించింది. మహిళ రిజర్వేషన్ పేరుతో ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తోందని ఆరోపించింది.

**ఏప్రిల్‌లో బిల్లుకు ఎదురుదెబ్బ**

2026 బడ్జెట్ సమావేశాల్లో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఎదురుదెబ్బ తగిలింది. ఏప్రిల్ 17న జరిగిన ఓటింగ్‌లో మొత్తం 528 మంది ఎంపీలు పాల్గొన్నారు. వారిలో 298 మంది బిల్లుకు అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలోని ఓట్లలో మూడింట రెండు వంతుల మద్దతు అవసరం. అంటే 352 ఓట్లు రావాల్సి ఉండగా, అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక పార్లమెంట్ వర్షాకాల? సమావేశాలు నిరవధిక వాయిదా రెండు వారాలపైగా అవుతున్న ఇంతవరకు ప్రోరోగ్?పై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి ప్రతిపాదన తీసుకొస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## 'ఆపరేషన్ సిందూర్‌లో చైనా పాత్రపై గందరగోళం' - మాజీ జనూ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా- పాకిస్థాన్ మధ్య సైనిక సహకారంపై మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు వర్షం కురిపించింది. గతంలో డిప్యూటీ చీఫ్? ఆఫ్? ఆర్మీ స్టాఫ్? లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు, తాజాగా అనిల్ చౌహాన్ చెప్పిన అంశాలకు పొంతన లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గతేడాది రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలు, తాజాగా అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను జైరాం రమేశ్ ఎక్స్?లో షేర్ చేశారు. చైనా- పాక్ సైనిక సహకారంపై భిన్నమైన వాదనలు ఎందుకు వినిపిస్తున్నాయని ప్రశ్నించారు. 2025 జులై 4న లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా–పాకిస్థాన్ మధ్య ఉన్న సహకారం గురించి తీవ్రంగా ప్రస్తావించారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. అయితే 2026 ఆగస్టు 25న మాజీ సీడీఎస్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు అందుకు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఏం జరుగుతోంది కథనాన్ని మార్చేందుకు ఏదైనా లోతైనా ప్రణాళిక ఉందా దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చైనాతో సంబంధాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆయన విమర్శలు చేశారు. చైనా విషయంలో మోదీ ప్రభుత్వం రాజీ ధోరణిని అనుసరిస్తోందా? అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

**'చైనా పాక్‌కు అన్ని విధాలా సహకరించింది'**

2025లో లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలను జైరాం రమేశ్ ప్రస్తావించారు. మే 7 నుంచి 10 వరకు భారత్–పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణను చైనా ఆయుధ వ్యవస్థలను పరీక్షించుకునే 'లైవ్ ల్యాబ్'గా ఉపయోగించుకుందని ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలా మద్దతు అందించిందని, తుర్కియే కూడా ఆయుధ సామగ్రిని సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. పాక్ ముందుండి పోరాడుతున్నప్పటికీ, చైనా, తుర్కియే మద్దతుతో భారత్ ఒకేసారి కనీసం ముగ్గురు ప్రత్యర్థులను ఎదుర్కొందని తెలిపారు. పాకిస్థాన్ సైన్యానికి చైనా ఉపగ్రహాల ద్వారా భారత సైనిక మోహరింపులపై సమాచారం అందిందని కూడా రాహుల్ సింగ్ అప్పట్లో పేర్కొన్నట్లు గుర్తు చేశారు.

అయితే తాజాగా అనిల్ చౌహాన్ దీనిపై భిన్నమైన వివరణ ఇచ్చారు. పాకిస్థాన్ వద్ద ఉన్న సైనిక ప్లాట్?ఫామ్?ల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనా తయారీకి చెందినవేనని తెలిపారు. విదేశీ ఆయుధ వ్యవస్థలను ఒక దేశం కొనుగోలు చేసినప్పుడు వాటి నిర్వహణ, మరమ్మతులు, సాంకేతిక సేవల కోసం ఆయా తయారీ సంస్థల ప్రతినిధులు అక్కడ ఉండటం సాధారణమేనని వివరించారు. యుద్ధ సమయంలో ఆయుధ వ్యవస్థలు పనిచేసేలా చూసే బాధ్యత ఆయా సంస్థలపై ఉంటుందని చెప్పారు. పాకిస్థాన్‌లో చైనా ఆయుధ తయారీ సంస్థల ప్రతినిధులు ఉండటం విషయాన్ని చైనా కూడా అంగీకరించిందని, ఇందులో కొత్త విషయం ఏమీ లేదని చౌహాన్ అన్నారు. ఇదే విధంగా భారత్‌లోనూ రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌కు చెందిన ఆయుధ సంస్థల ప్రతినిధులు తమ పరికరాల నిర్వహణ కోసం ఉండే అవకాశం ఉందని వివరించారు.

# మరో ఘోరం

**చిలకలూరిపేట/బెలుగుప్ప** వారందరిదీ ఒకే గ్రామం.. అంతా బంధువులు. చిన్నారి పుట్టినరోజు వేడుకకు వెళ్లారు. రోజంతా సంతోషంగా గడిపారు. ఆనందంగా పుట్టినరోజు వేడుక చేసుకున్నారు. ఆ తర్వాత ఆటోలో స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. కాసేపట్లో గ్రామానికి చేరుకోవాల్సిన సమయంలో ఊహించని ఘోరం జరిగింది. ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించారు. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన చవుటుపల్లి లక్ష్మమ్మ చెల్లెలు పలకలూరు సుబ్బులమ్మ ప్రకాశం జిల్లా జే పంగులూరు మండలం కొండ మంజులూరులో ఉంటోంది. సుబ్బులమ్మ మనవడు మరియబాబు కుమార్తె నక్షత్ర తొలి పుట్టినరోజు వేడుకలు బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకకు వేలూరు నుంచి బంధువులు 15మంది ఆటోలో వెళ్లారు. రాత్రి పొద్దుపోయే వరకు వేడుకలో పాల్గొన్నారు. విందు భోజనాలు చేసి తిరుగు ప్రయాణమయ్యారు. చిలకలూరిపేటకు చేరుకుని.. పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్ నుంచి వేలూరు వెళ్లేందుకు ఆటో మలుపు తిరుగుతుండగా విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న వరుణ్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. బస్సు బలంగా ఢీకొట్టడంతో ఆటోలోనివారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతుల్లో చవుటుపల్లి లక్ష్మమ్మ(75), ఆమె కోడలు సువార్త(45), కుమార్తె బొంతా గంగమ్మ(50), భార్యాభర్తలు బొంత బాబురావు(62), మణెమ్మ (55), వరుసకు అత్తా కోడళ్లు బొంత సంపూర్ణమ్మ (70), బొంత మరియమ్మ(50) ఉన్నారు. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు బొంత పల్లవి, తాళ్లూరి అభిరామ్, బొంత శ్యామేల్‌రాజు, బొంత దివ్య.. మరో నలుగురు చవుటుపల్లి ధనమ్మ, చవుటుపల్లి సబ్బులమ్మ, వెంకాయమ్మ, ఆటో డ్రైవర్ బొంత అరుణ్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చిలకలూరిపేట, గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

### స్వగ్రామంలో శోకం..

ఒకే గ్రామానికి చెందిన ఏడుగురు చనిపోవడంతో వేలూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతులందరూ వ్యవసాయ కూలీలు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు.. చిలకలూరిపేట ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించారు. ప్రైవేట్ ట్రావెల్స్‌తో మాట్లాడి తగిన పరిహారం అందించేలా చూడాలని అధికారులను పుల్లారావు కోరారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరిగేలా చూస్తానని ఎంపీ లావు హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ బాధిత కుటుంబ సభ్యులను, అధికారులను అడిగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రమాద ఘటనపై చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.




### నిర్లక్ష్యం బలి తీసుకుంది!

ఆటో, బస్సు డ్రైవర్లు కొంచెం జాగ్రత్త వహించినా ప్రమాదం జరిగి ఉండేది కాదని తెలుస్తోంది. అడ్డరోడ్డులో ఆటో మలుపు తిరిగే సమయంలో బస్సు ఆటోను ఢీకొట్టింది. డ్రైవర్లిద్దరూ అప్రమత్తంగా వ్యవహరించి ఉంటే ప్రమాదం జరిగేది కాదని తెలుస్తోంది. అతివేగంతో దూసుకెళ్లే ప్రైవేటు బస్సులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

చిలకలూరిపేట ఘోర రోడ్డుప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాద ఘటనపై పవన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినవారి ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ చిలకలూరిపేట దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు.

# వెలుగుల వెలిగొండ

-మొదటిపేజీ తరువాయి

నెల్లూరు, కడప జిల్లాల్లో తక్కువ వర్షపాతంతో నిత్యం కరువు కాటకాల సమస్యలకు పరిష్కారంచూపడంతో పాటు సురక్షిత తాగునీరు లేని ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల విముక్తి కోసం రూపకల్పన చేసిన ప్రాజెక్టు వెలిగొండ. శ్రీశైలం నుంచి కృష్ణా వరద నీటిని నల్లమల కొండల కింద నిర్మించిన రెండు సొరంగాల ద్వారా నల్లమల సాగర్ రిజర్వాయర్‌కు తరలించి 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. అంతేకాకుండా నల్లమల సాగర్ రిజర్వాయర్‌ను నీటితో నింపడం వల్ల సమీప ప్రాంతాల్లో ప్రస్తుతం 30 నుంచి 60 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు పెరిగి 6 మీటర్లలోనే అందుబాటులోకి రానున్నాయి.

### శంకుస్థాపన చేసింది చంద్రబాబే

1985లోనే వెలిగొండ ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటికీ 1994లో దీనికి సంబంధించిన డీపీఆర్ పూర్తయ్యింది. 1996 మార్చి 5న నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నల్లమల కొండల శ్రేణిగా పిలిచే వెలిగొండల శ్రేణిలో గ్యాప్‌లను పూడ్చటం ద్వారా రిజర్వాయర్ పూర్తి చేయాలనేది ప్రణాళిక. 1998లోనే సుంకేసుల, గొట్టిపడియ డ్యామ్‌లకు రూ.138 కోట్ల పరిపాలన అనుమతులు వచ్చాయి. అనంతరం కాకర్ల డ్యాంకు కూడా ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఆనకట్టల నిర్మాణం పూర్తయి 53.85 టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ రూపుదిద్దుకుంది. దోర్నాల మండలం కొత్తూరు వద్ద సొరంగాలు ఉన్న ప్రాంతం నుంచి దాదాపు 22 కి.మీ దూరంలో ఉన్న నల్లమల సాగర్‌కు ఫీడర్ కాలువ ద్వారా నీటిని తరలిస్తారు. ఈ రిజర్వాయర్ నుంచి ప్రధాన కాలువల ద్వారా నిర్దేశిత ప్రాంతాలకు నీటిని అందిస్తారు.

### పనుల్లో జాప్యంతో పెరిగిన అంచనా వ్యయం

2004లో టన్నెల్-1, 2009లో టన్నెల్-2 పనులు ప్రారంభమైనప్పటికీ తవ్వకాల సమయంలో ఏర్పడిన అవాంతరాల కారణంగా జాప్యం జరిగింది. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ యంత్రం ఇరుక్కుపోవడం వల్ల పనులు నిలిచిపోయాయి. 2014కు ముందు సరైన ప్రణాళిక లేకుండా చేసిన పనుల వల్ల కాలవ్యవధితో పాటు ప్రాజెక్టు అంచనా వ్యయం కూడా పెరిగిపోయింది. 1996లో రూ.980 కోట్లతో ప్రారంభమైన అంచనా వ్యయం ఇప్పుడు రూ.10,200 కోట్లకు చేరింది. టన్నెల్ నిర్మాణాలు పూర్తికాకుండానే కాలువల తవ్వకం పనులు చేయడం, నిర్వాసితుల సమస్య వదిలేయడం వంటి చర్యలతో 2014కు ముందు కేవలం మట్టి తవ్వకం పనులపైనే శ్రద్ధ చూపారు. ప్రధాన కాలువ తవ్వకం కూడా పూర్తి చేయకపోగా, బ్రాంచ్ కాలువ, మేజర్, మైనర్ కాలువల నిర్మాణం చేపట్టలేదు. ఫీడర్ కాలువ పూర్తి చేసినట్టు మట్టి పనులతో చేతులు దులుపుకోవడంతో వర్షం కురిసినప్పుడు వచ్చిన వరద నీటికే ఫీడర్ కాలువకు నాలుగైదు చోట్ల గండ్లు పడ్డాయి.

### చంద్రబాబు హయాంలోనే పనుల్లో వేగం

2014 జూన్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచారు. ఐదేళ్ల కాలంలో రూ.1,388.81 కోట్ల పనులు పూర్తి చేశారు. 18.8 కి.మీ పొడవున్న టన్నెల్-1లో అప్పటికి బ్యాలెన్స్ ఉన్న 7.2 కి.మీల తవ్వకంలో 2019 నాటికి 4.3 కి.మీ పూర్తి చేశారు. టన్నెల్-2లో 10 కి.మీ తవ్వాల్సి ఉంటే అందులో 2019 నాటికి 2.3 కి.మీ పూర్తి చేశారు. 2024లో మళ్లీ సీఎంగా పగ్గాలు చేపట్టాక కేవలం రెండేళ్ల రెండు నెలల్లో రూ.2,402 కోట్ల పనులు పూర్తి చేశారు. ఫీడర్ కాలువ పటిష్ఠతకు రూ.456 కోట్లు ఖర్చు చేసి కాంక్రీట్ రిటైనింగ్‌వాల్, లైనింగ్ పనులు పూర్తి చేశారు. టన్నెల్-2లో బెంచింగ్ లైనింగ్ పనులు వేగంగా చేశారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో 2,770 మీటర్ల బెంచింగ్ పనులు చేస్తే, కూటమి హయాంలో 4,924 మీటర్ల పనులు పూర్తి చేశారు., వైసీపీ సర్కారు ఐదేళ్లలో 702 మీటర్ల లైనింగ్ మాత్రమే చేయగా, కూటమి వచ్చాక 6,988 మీటర్ల లైనింగ్ పూర్తి చేసింది. టీబీఎం తొలగింపునకు కోర్టు అనుమతులతో వెంటనే పనులు ప్రారంభించి దాని విడిభాగాలు బయటకు తెచ్చారు. మొత్తం 1,901 టన్నులకు గాను ఇప్పటికి 1,650 టన్నుల భాగాలు బయటకు తీశారు. కొల్లంవాగు వద్ద హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేయడంతో పాటు అక్కడ కుప్పగా పోసిన మక్, టన్నెల్‌లలో ఉన్న దాదాపు 1.20లక్షల క్యూ.మీ మక్ (మట్టి వ్యర్థాలు) తొలగింపు పూర్తి చేశారు.

### నిర్వాసితుల సమస్యకు పరిష్కారం

వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో ఉన్న 7,321 నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లింపును కూటమి ప్రభుత్వం చేపట్టింది. నీటి విడుదలకు ముందే చెల్లిస్తామని చెప్పినట్టుగానే జూన్ 29న రూ.306 కోట్లు, రెండో విడత ఈనెల 19న రూ.200 కోట్లు, మూడో విడత 22న రూ.250 కోట్లు చెల్లించింది. మిగిలిన రూ.132 కోట్ల పరిహారాన్ని నిర్వాసితులకు సంబంధించిన సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇక త్వరలో నీటి విడుదల చేయనున్న నేపథ్యంలో 11 గ్రామాల నిర్వాసితులు ఊళ్లు ఖాళీ చేసి బయటకు వస్తున్నారు. వారికి కేటాయించిన కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించిన ప్రభుత్వం ప్లాట్ల కేటాయింపును పూర్తి చేస్తోంది. మొత్తంమీద 2014 నుంచి 2019వరకు రూ.1,388.81 కోట్లు, 2024 నుంచి ఇప్పటివరకు రూ.2,402.35 కోట్లు ఖర్చు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుంది. మధ్యలో వైసీపీ సర్కారు పూర్తి కాని ప్రాజెక్టును జాతికి అంకితం చేయగా.. అన్ని పనులూ చేసి ఈ నెల 31న మొదటి సొరంగం ద్వారా 10.7 టీఎంసీల నీటిని విడుదల చేసి నల్లమలసాగర్ రిజర్వాయర్‌కు చేరుస్తున్నారు.

### జగన్ సర్కారు నిర్వాకం

2019-24 మధ్య జగన్ సర్కారు ప్రాజెక్టు పనులను పూర్తిగా అపహాస్యం చేసింది. ఐదేళ్లలో కేవలం రూ.981.66 కోట్ల పనులను చేసి అందులో కూడా రూ.140 కోట్ల బిల్లులను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచింది. టన్నెల్-2లో ఇరుక్కుపోయిన టీబీఎం తొలగింపు గురించి కనీస ఆలోచన చేయలేదు. హెడ్ రెగ్యులేటర్ పనులు కూడా పూర్తి చేయలేదు. నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ విషయం పట్టించుకోకుండా పునరావాస కాలనీలను కూడా వదిలేయడంతో చిల్లచెట్ల మధ్య కాలనీలన్నీ ఉండిపోయాయి. ఇవన్నీ చేయకుండానే నాటి సీఎం జగన్ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేశారు.

### ప్రాజెక్టు పరిధి

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నాలుగు జిల్లాల్లోని 30 మండలాల పరిధిలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మార్కాపురం జిల్లాలో 20 మండలాలు, ప్రకాశంలో 3, నెల్లూరులో 5, కడప జిల్లాలో 2 మండలాలకు నీరందుతుంది. ఫ్లోరైడ్ ప్రాంతాల్లోని 23 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుంది. నాలుగు జిల్లాల్లో 9 నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది. వాటిలో ఎర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, కొండపి, దర్శి, ఉదయగిరి, ఆత్మకూరు, బద్వేలు నియోజకవర్గాలు ఉన్నాయి. భూగర్భ జలాల మట్టాలు పెరుగుతాయి. 840 అడుగుల శ్రీశైలం ఫోర్‌షోర్ నుంచి కృష్ణా వరద జలాలు అందుబాటులోకి వస్తాయి.

### కొనసాగుతున్న వెలిగొండ సంబరాలు

వెలిగొండ ప్రారంభానికి సిద్ధమవడంతో మార్కాపురం జిల్లా అంతటా సంబరాలు సాగుతున్నాయి. వరాల వెలిగొండ వారోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ కూటమి ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అందులో భాగంగా ఎర్రగొండపాలెంలో గురువారం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నకేశవస్వామి ఆలయ మాడవీధుల్లో భారీఎత్తున మహిళలతో కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు.

### కీలక ఘట్టాలు

1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రతిపాదనను ఉమ్మడి ప్రకాశం జిల్లాల నేతలు తీసుకువెళ్లారు.

1994లో ఈ ప్రాజెక్టు సమగ్ర నివేదిక సిద్ధమైంది.

1996 మార్చి 5వ తేదీన ముఖ్యమంత్రిగా
చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు భూమి పూజ చేశారు.

1998లో ఇంజనీర్-సలహాదారు రామకృష్ణయ్య ప్రాజెక్టు ప్రాథమిక నివేదిక తయారు చేశారు.

1998లో సుంకేసుల, గొట్టిపడియ ఆనకట్టలకు రూ.138 కోట్లతో పాలనా అనుమతులు.

1999లో సుంకేసుల గ్యాప్ పనులు ప్రారంభం

మారనున్న 'మార్కాపురం' భవిష్యత్తు

బిందెడు నీళ్ల కోసం ఎదురు చూపులు.. ఫ్లోరైడ్ సమస్యలతో అనారోగ్యం బారినపడటం.. పంట పండుతుందనే ఆశతో విత్తనం వేయడం.. పంట పండకపోతే వలసపోవడం.. ఇవన్నీ మార్కాపురం జిల్లా ప్రజల కష్టాలు. వర్షం పడితే పంట.. పండకపోతే అప్పు. బోరు పనిచేస్తే సాగు.. అడుగంటితే వలస. ఇలా తరతరాలుగా కరువుతో పోరాడిన ప్రజల కష్టాలు తీర్చేందుకు వెలిగొండ ప్రాజెక్టు భరోసా ఇవ్వనుంది. ఒకప్పుడు రాయలసీమ కంటే తీవ్ర కరువు కాటకాలకు చిరునామాగా నిలిచిన మార్కాపురం ప్రాంతానికి ఇప్పుడు వెలిగొండ జలాలు కొత్త ఆశలు తీసుకొస్తున్నాయి.

## అందరినీ క్షేమంగా తేవడమే మన ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని,

**41 మంది చిక్కుకున్నారు..**

మానస సరోవర్ యాత్రకు వెళ్లి చిక్కుకుపోయిన ఏపీ యాత్రికుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రానికి చెందిన 41 మంది నేపాల్ వరదల్లో చిక్కుకున్నట్లు ఇప్పటివరకు గుర్తించామని.. వీరిలో 34 మంది సురక్షితంగా ఉన్నారని, మరో ఏడుగురి ఆచూకీ తెలియాల్సి ఉందన్నారు. రహదారి, విమాన మార్గాలు పునరుద్ధరించాల్సి ఉండడంతో ప్రస్తుతం కొందరు అక్కడే చిక్కుకుపోయారని తెలిపారు. కర్నూలు-ఆదోని ప్రాంతానికి చెందిన నలుగురు టిబెట్‌లో సురక్షితంగా ఉన్నారని, వారితో మాట్లాడామని చెప్పారు. తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు కాట్‌మాండూలో సురక్షితంగా ఉన్నారని, వారిని కూడా ఆర్టీజీఎస్ నుంచి సంప్రదించామని తెలిపారు. చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన ఏడుగురు గల్లంతయ్యారని.. వారి ఫోన్లు అందుబాటులో లేవని చెప్పారు. సమాచారాన్ని బాధితుల కుటుంబాలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని చెప్పారు. ఢిల్లీ ఏపీ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం సమాచారం సేకరిస్తున్నామని.. కేంద్రంతో పాటు కాట్‌మాండూ, చైనా ఎంబసీలతో సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు.

## రూ.1,430 కోట్లతో అభివృద్ధి పనులు

-మొదటిపేజీ తరువాయి

అంగీకరించడంతో పాటు, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు కూడా ఆమోదం లభించింది. నేషనల్? ఇన్‌స్టిట్యూట్? ఆఫ్? ఎలక్ట్రానిక్స్?, ఐఓసీఎల్? గ్రీన్? ఎనర్జీ అభివృద్ధికి కూడా అనుమతులు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. 2026 జనవరి 6 లోపు రుణాలు తీసుకున్న రెండో దశ భూ సమీకరణ రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించినట్లు తెలిపారు. 'నగరంలో 135 లీటర్ల నీటిని ప్రతీ ఇంటికి ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పుడున్న పైప్?లైన్లతో ఆ నీటి పంపిణీ చెయ్యడానికి కుదరదు. వాటర్? పైప్?లను మార్చడానికి అదనంగా రూ. 533 కోట్లు విడుదల చెయ్యడం జరిగింది. ఎల్పీఎల్? చిన్న రోడ్లు వెయ్యాలనుకున్నాం. కొన్ని సంస్థలతో వీటిని అధ్యయనం చేయించాం. కొత్త నగరానికి తరచూ ఎక్కువ వాహనాల రాకపోకలు ఉంటాయి కానీ సీసీ రోడ్లు వేస్తే దెబ్బతినే అవకాశం ఉందని నిపుణులు చెప్పారు. ఆ సమస్యకు చెక్? పెట్టేందుకు బీటీ రోడ్లకు అనుమతులు వచ్చాయి. సెంట్రలైజ్?డ్? పబ్లిక్? లైబ్రరీ, ఆడిటోరియం, హెచ్?ఆర్? భవనాల నిర్మాణాలకు ఐఓసీతో ఎంఓయూలు కుదుర్చుకోవడానికి అనుమతులు వచ్చాయి.' -పి. నారాయణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

## పంచదార్ల కొండపైతవ్వకాలు బంద్!

**అమరావతి :** అనకాపల్లి జిల్లా పంచదార్ల కొండపై ఉన్న ఆలయాల సంరక్షణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కొండప్రాంతాన్ని నో మైనింగ్ జోన్‌గా ప్రకటిస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఆ ప్రాంతంలో ఇప్పటికే ఇచ్చిన గ్రావెల్ మైనింగ్ లీజులు పనిచేయవని సర్కారు స్పష్టం చేసింది. ఇకపై భవిష్యత్తులోనూ అక్కడ ఎలాంటి మైనింగ్ అనుమతులు ఇవ్వరు. ఇంకోవైపు.. అక్కడ జరిగిన అక్రమ మైనింగ్‌పైనా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే గనుల శాఖ అధికారిని సస్పెండ్ చేసింది. తాజాగా అక్రమ తవ్వకాలు జరిపిన లీజుదారు నుంచి పెనాల్టీ వసూలుకు డిమాండ్ నోటీసులు జారీ చేసింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచ దార్ల గ్రామంలోని కొండపై శ్రీ ఉమా ధర్మలింగేశ్వర ఆలయం, రాధా మాధవస్వామి, విశ్వేశ్వరస్వామి, సహస్ర లింగేశ్వరస్వామి ఆలయాలు చాలా ఉన్నాయి. రాధామాధవస్వామి ఆలయ గర్భంలో ఐదు ధారలు ప్రవహిస్తుంటాయి. అందుకే ఈ ప్రాంతానికి పంచధారలని.. పంచదార్ల కొండ అని పేరు వచ్చిందని చెబుతుంటారు. ఈ ఏడాది మే నెలలో ఈ కొండ ప్రాంతంలోని సర్వే నంబర్ 1లో 2.153 హెక్టార్ల పరిధిలో గ్రావెల్ మైనింగ్ లీజును విజయ్‌కుమార్‌నాయుడు అనే వ్యక్తికి గనుల శాఖ ఇచ్చింది. అయితే లీజుదారు హద్దులు దాటి.. నిబంధనలకు విరుద్ధంగా ఆలయాలకు సమీపంగా మైనింగ్ చేసుకుంటూ వెళ్తుండడంతో గర్భగుడులకు ప్రమాదం పొంచి ఉందని భక్తులు, గ్రామస్థులు ఆందోళనలకు దిగారు.ఇటు దేవదాయ శాఖకు, అటు రెవెన్యూ, అటవీ, పర్యావరణ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. అక్రమ మైనింగ్‌ను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని అనకాపల్లి గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ)కి సైతం ఫిర్యాదులు అందాయి. అయితే గనుల శాఖ అధికారులు పెద్దగా స్పందించలేదు. ఇందుకు కారణం రాజకీయ ఒత్తిళ్లే. మైనింగ్ చేసేది ఓ ప్రముఖ ప్రజాప్రతినిధికి కావలసిన వ్యక్తి అని.. అక్కడ ఏం జరిగినా కన్నెత్తి చూడవద్దని, ఫిర్యాదులను లెక్కచేయొద్దని మౌఖిక ఆదేశాలు ఉండడం వల్లే వారు మౌనం వహించారని విమర్శలు వెల్లువెత్తాయి.

అక్ర మ మైనింగ్ ఫిర్యాదులపై తొలుత విచారణ జరిగింది. నేరుగా జిల్లా ఏడీ శ్రీనివాస్ నేతృత్వంలో జాయింట్ సర్వే చేయించారు. లీజు ఏరియాను దాటి వాయవ్య దిశగా ప్రభుత్వ భూముల పరిధిలో 1.39 లక్షల టన్నుల మేర గ్రావెల్ తవ్వినట్లు నిర్ధారించారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని గనుల శాఖ తేల్చింది. డిస్పాచ్ పర్మిట్లు 1.04 లక్షల మెట్రిక్ టన్నుల వరకే లీజుదారుకు ఇచ్చారు. ఆయన పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలకు పాల్పడ్డారని గనుల శాఖ గుర్తించింది. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా, ప్రజాప్రతినిధులు సమాచారం ఇచ్చినా స్పందించని గనుల శాఖ ఏడీ శ్రీనివ్ష?సను సస్పెండ్ చేసింది. తర్వాత మైనింగ్ లీజుదారుకు కూడా నోటీసులు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తవ్వి తీసుకెళ్లిన గ్రావెల్‌కు పెనాల్టీ చెల్లించాలని స్పష్టంచేశారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పంచదార్లకొండను నో మైనింగ్ జోన్‌గా ప్రకటించాలని గనుల శాఖ డైరెక్టర్ డబ్ల్యూబీసీ చంద్రశేఖర్ ఈనెల 17న ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. నిజానికి పంచదార్లకొండ ప్రాంతంలో 2.153 హెక్టార్ల పరిధిలో గ్రావెల్ మైనింగ్ లీజు అనుమతులు పదేళ్లకు సరిపడా ఇచ్చారు. అయితే అక్రమ మైనింగ్ నిర్ధారణ అయిన నేపథ్యంలో అనుమతులు నిలిపివేసి.. కొండ ప్రాంతంలో మైనింగ్‌పై మొత్తంగా నిషేధం విధించాలని డైరెక్టర్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు సర్కారు తాజాగా ఆమోదం తెలిపింది. పంచదార్లకొండపై మైనింగ్‌ను నిషేధిస్తూ, ఆ ప్రాంతాన్ని నో మైనింగ్ జోన్‌గా ప్రకటిస్తూ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా గురువారం జీవో 226 జారీ చేశారు. త్వరలో ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులపై కూడా క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నారు.

## హిందూ సెంటిమెంట్ కు చోటుందా

**నెల్లూరు :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత రాజకీయాలకు కొంతకాలం దూరంగా ఉన్న వి.విజయసాయిరెడ్డి క్యాంపు మార్చి, సరికొత్త రాజకీయ పార్టీ పెడుతున్నట్లు ఆకస్మికంగా ప్రకటించడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. అయితే, పార్టీ స్థాపన కంటే ఎక్కువగా ఆయన ఎంచుకున్న హిందూత్వ ఎజెండా, సామాజిక మతపరమైన అంశాలు ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా కాకినాడ లవ్ జిహాద్ ఆరోపణల వ్యవహారం, సాధిక్ ఖాన్ అంశంపై పదే పదే మాట్లాడటం , ఏపీలో మత మార్పిడుల నిరోధక చట్టం తేవాలని కోరడం ద్వారా తన నూతన పొలిటికల్ లైన్ హార్డ్ కోర్ హిందూత్వ అని విజయసాయిరెడ్డి స్పష్టమైన సంకేతాలిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే.. ఉత్తరాది రాష్ట్రాలు లేదా పక్కనే ఉన్న కర్ణాటక మాదిరిగా మతపరమైన సమీకరణాలు , పోలరైజేషన్‌ఓటు బ్యాంకుగా మారిన దాఖలాలు లేవు . ఉమ్మడి ఏపీ నుంచి నేటి వరకు ఇక్కడ రాజకీయం అంతా కుల సమీకరణాలు, సంక్షేమ పథకాలు, స్థానిక అభివృద్ధి , బలమైన ప్రాంతీయ నాయకత్వాల చుట్టూనే తిరిగింది. బీజేపీ కూడా ఏపీలో సుదీర్ఘకాలంగా ఉనికిలో ఉన్నప్పటికీ, ఒంటరిగా మత ఆధారిత ఓట్లతో సక్సెస్ కాలేకపోయింది. అందుకే విజయసాయిరెడ్డి తెరపైకి తెచ్చిన లవ్ జిహాద్ , మత మార్పిడుల కార్డు ఆంధ్రా నేలపై ఎంతవరకు ఫలితాన్నిస్తుందనేది ప్రధాన ప్రశ్న.ఏపీ ఓటర్లు ఎప్పుడూ కుల ప్రాతిపదికన, సంక్షేమ ఆధారంగా ఓటు వేయడానికి ప్రాధాన్యతనిచ్చారు తప్ప.. తీవ్రమైన మతపరమైన ఎజెండాలను స్వీకరించలేదనడానికి గత ఎన్నికల ఫలితాలే ఉదాహరణ. విజయసాయిరెడ్డి ఈ వ్యూహాన్ని ఎంచుకోవడం వెనుక బలమైన రాజకీయ అంశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. వైఎస్సార్సీపీ మైనారిటీలు, క్రిస్టియన్ల వైపు ఆకర్షితమైందనే టాక్ ఉన్నందున .. అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కూడా మైనారిటీ ఓట్లను కోల్పోకూడదనే భయంతో లవ్ జిహాద్ వంటి సున్నితమైన అంశాలపై మాట్లాడటానికి వెనుకాడుతోందని ఆయన బహిరంగంగానే ఆరోపించారు. ఈ రెండు ప్రధాన వర్గాల మధ్య ఖాళీగా ఉన్న కట్టర్ హిందూ ఓటు బ్యాంకు ను టార్గెట్ చేయడం ద్వారా, తన కొత్త పార్టీకి ఒక ప్రత్యేకమైన గుర్తింపు సాధించవచ్చని విజయసాయిరెడ్డి భావిస్తున్నారని అనుకోవచ్చు.

# అంతర్జాతీయ క్రీడా వేదికపై మడికి గ్రామం నుండి ఉంద్రాసపు విలియం కేరి స్వర్ణ కాంతులు

## భూటాన్‌పై హోరాహోరీ పోరులో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించిన విలియం కేరి.

## భారత జెండాను అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించిన కోనసీమ క్రీడా తార.

**ఆలమూరు ఆగస్టు 27(ప్రజాజ్యోతి):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఉంద్రాసపు సుందర విజయ్,రాజమణి దంపతుల కుమారుడు ఉంద్రాసపు విలియం కేరి భారత క్రీడా రంగంలో తన ప్రతిభను ప్రపంచానికి చాటుతూ అరుదైన ఘనత సాధించాడు.హిందుస్థాన్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విలియం కేరి, భారత అండర్-15 గోల్ షాట్ బాల్ జట్టుకు ఎంపికై, అంతర్జాతీయ స్థాయిలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించాడు. ఇటీవల జరిగిన ఇంటర్నేషనల్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్--2026లో భూటాన్‌తో జరిగిన హోరాహోరీ పోరులో తన అద్భుతమైన క్రీడా ప్రతిభను ప్రదర్శించి జట్టు విజయానికి కీలకంగా నిలిచాడు.చిన్న వయస్సులోనే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగిన విలియం కేరి, అంతర్జాతీయ వేదికపై తన ఆటతీరుతో అందరి ప్రశంసలు అందుకున్నాడు. ప్రతిష్టాత్మక పోటీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతకాన్ని సాధించడం ద్వారా భారత కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ క్రీడా వేదికపై ఎగురవేశాడు. విలియం కేరి సాధించిన ఈ విజయం కేవలం అతని వ్యక్తిగత విజయమే కాకుండా మడికి గ్రామానికి, ఆలమూరు మండలానికి, కోనసీమ జిల్లాకు, యావత్ ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలిచింది. ఒక సాధారణ గ్రామం నుంచి అంతర్జాతీయ క్రీడా వేదిక వరకు ఎదిగి, భారతదేశం తరపున బరిలోకి దిగిస్వర్ణ పతకం సాధించడం ద్వారా యువతకు విలియం కేరి ఆదర్శంగా నిలిచాడు.ఈ విజయానికి విలియం కేరి తల్లిదండ్రుల సుందర్ విజయం రాజమణి దంపతుల ప్రోత్సాహం, హిందుస్థాన్ డిఫెన్స్ అకాడమీ శిక్షణ, కోచ్‌ల మార్గదర్శకత్వం, అతని కఠోర సాధన, ఆత్మవిశ్వాసం ప్రధాన కారణాలుగా నిలిచాయి భారత జెండాను అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించిన మడికి గ్రామపు ముద్దుబిడ్డ విలియం కేరికి గ్రామస్థులు, క్రీడాభిమానులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు ఘన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించి భారతదేశానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.




# రాష్ట్రము లోని కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ముస్లింలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.ఇన్సాఫ్ డిమాండ్

**నంద్యాల ఆగస్టు=27ప్రజాజ్యోతి** రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో ముస్లింలకు ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా తంజీబ్ ఏ ఇన్సాఫ్ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో డిఆర్ఓ రామ్ నాయక్ గారికి డిమాండ్స్ కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర నాయకులు ఎస్. బాబా ఫక్రుద్దీన్. బాదుల్లా. యస్.కలాం. మహమ్మద్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.రియాజ్. మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపుగా 36 లక్షలకు పైగా ముస్లింల జనాభా కలదు. గత ఎన్నికల సమయంలో ముస్లింలకు పెద్ద ఎత్తున హామీలు ఇవ్వడం జరిగింది. వాటిలో కొన్ని ఇప్పటికి ప్రారంభించబడ లేదు. మరికొన్ని నామమాత్రంగా మాత్రమే అమలు చేయడం జరిగిందని చదువుకున్నటువంటి ముస్లిం యువతకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 50% సబ్సిడీతో కూడిన రుణాలు ఇచ్చి ఆదుకుంటామని హామీ యిచ్చారు. ఇప్పటి వరకు ఈ హామీని నెరవేర్చలేదని ఉర్దూ స్కూల్స్ 3,4,5 తరగతుల పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మ్యాపింగ్ చేయడం ద్వారా ఉర్దూ విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అదే సమయంలో తెలుగు, ఇంగ్లీషులో బోధించే ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉందని అందువల్ల ఉర్దూ స్కూల్లో డ్రాప్స్ అవుట్లు పెరుగుతున్నాయి. వెంటనే విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు దీనిపై దృష్టి సారించి ఖాళీగా ఉన్నటువంటి ఉర్దూ టీచర్స్ పోస్టులను భర్తీ చేయాలని పేద ముస్లిం యువతుల వివాహాల కొరకు దుల్హన్ పథకం క్రింద ఇస్తామన్న లక్ష రూపాయలను వెంటనే ఇచ్చేలా చూడాలని చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పినారు వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని అన్నారు రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున చెల్లిస్తామన్న పథకాన్ని వెంటనే అమలు. ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనాన్ని బకాయిలు లేకుండా సకాలంలో చెల్లించాలని వక్ఫ్ ఆస్తులను అన్యాకాంతం అవ్వకుండా పరిరక్షించి. కబ్జా అయినటువంటి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు



# పోలవరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య



పోలవరం జిల్లా దైవజనుల ఆత్మీయ సదస్సు మరియు లోగో ఆవిష్కరణ కార్యక్రమం

## ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పాస్టర్ జలకం భీమయ్య (కాలేబు) ఎన్నిక

## నూతన కార్యవర్గానికి బిషప్‌లు, క్రైస్తవ పెద్దల అభినందనలు

## ఘనంగా జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ లోగో ఆవిష్కరణ

**ఎటపాక, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ పోలవరం జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు రాజవొమ్మంగిలో ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎటపాక మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య పోలవరం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా, విస్సాపురం గ్రామానికి చెందిన పాస్టర్ జలకం భీమయ్య (కాలేబు) జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిషప్ ప్రతాప్ సిన్హా కొమ్మనాపల్లి, రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ జే. దానియల్ పాల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ జిల్లా స్థాయి దైవజనుల సదస్సు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాస్టర్లు, దైవజనులు, క్రైస్తవ ప్రతినిధులు హాజరై నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిషప్‌లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న దైవజనులను సమన్వయం చేసుకుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతం చేయాలని, క్రైస్తవ సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. అనంతరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన లోగోను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గానికి పలువురు దైవజనులు శుభాకాంక్షలు తెలియజేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమాజ హితానికి, పాస్టర్ల ఐక్యతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతన ప్రతినిధులు స్పష్టం చేశారు.


పోలవరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్‌గా పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య


పాస్టర్ జలకం భీమయ్య (కాలేబు) - ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ఎన్నిక

# హెచ్ ఎల్ సి, జి బి సి, ఎచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా సాగు నీటి విడుదలకై 28 వ తేదీన రైతులతో కలసి ధర్నా

-హాజరుకానున్న పి ఏ సి సభ్యులు ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జి వై. విశ్వేశ్వర రెడ్డి.




**ఆగస్టు 27 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :-ఉమ్మడి అనంతపురం జిల్లాకు జీవానదారమైన హెచ్ ఎల్ సి, జి బి సి ,ఎచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని రైతులు సాగు చేసిన పంటలు పూర్తి అయ్యే వరకు సాగునీటిని అందించాలని నియోజకవర్గ కేంద్రానికి దగ్గరలో ఉన్న చిన్న ముస్టురు గ్రామ సమీపాన గల బళ్ళారి బైపాస్ నందు హంద్రీనీవా కాలువ దగ్గర నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో 28 వ తేదీన అనగా శుక్రవారం రోజున ఉదయం 09:00 గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులు అందురు పార్టీ అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని ఈ ధర్నా నాని విజయవంతం చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మరియు యువనేత ప్రణయ రెడ్డి తెలియజేశారు.

# వదూవరులను ఆశీర్వదించిన కాటసాని రామిరెడ్డి



**నంద్యాల:ఆగస్టు=27 ప్రజాజ్యోతి** జమ్మలమడుగు పట్టణ శివారులోని అల్లే వారి వివాహ వైభవ క్షేత్రం నందు అవుకు మండలం ఉప్పలపాడు గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి గారి కుమార్తె, వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చల్లా విక్రాంత్ రెడ్డి గారి సోదరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పోచా శీలా రెడ్డి

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



**నంద్యాల ఆగస్టు=27ప్రజాజ్యోతి** నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి నంద్యాల జిల్లా అవుకు గ్రామం ఇ.బి.సి కాలనీకి చెందిన షేక్ ఖాదర్ బాష గారి ఆహ్వానం మేరకు ఇ. బి. సి. కాలనీ లో జరుగుతున్న నూతన గృహ ప్రవేశ మహోత్సవం లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన వై యస్ ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులుచల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

# నాగలక్ష్మమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధిరెడ్డి



**నంద్యాల :ఆగస్టు=27ప్రజాజ్యోతి** కునుకుంట్ల గ్రామం లో గురువారం గూడాల నాగలక్ష్మమ్మ అత్త మొదటి సంవత్సరం ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సినియర్ నాయకులు పాణ్యం మాజీ ఎమ్మ బిజ్జం ్ర పార్థసారధిరెడ్డి భార్య శ్రీమతి బిజ్జం ప్రణీత ట చిట్టెమ్మ ఊ గూడాల బ్రదర్స్ ది మారం భాస్కర్ రెడ్డి ది బిజ్జం అభిమానులు పాల్గొన్నారు

## జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన 30.276 గ్రాముల గంజాయిని ధ్వంసం చేసిన జిల్లా పోలీసు అధికారులు



**నంద్యాల:ఆగస్టు=27 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా మాదకద్రవ్య నిర్మూలన కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలోని 12 పోలీస్ స్టేషన్లలో గంజాయికి సంబంధించి 15 కేసులు నమోదు కాగా, ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న 30.276 గ్రాముల గంజాయిని నాశనం చేయడానికి ఎన్ డి పి యస్ చట్ట నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, ఐపిసి మరియు నంద్యాల జిల్లా డిడిసి కమిటీ సభ్యులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు మరియు పంచాయతీ అధికారుల సమక్షంలో పర్యావరణ నిబంధనలకు పూర్తి అనుగుణంగా, కాలుష్య నియంత్రణ మండలి సూచనలు మరియు ప్రమాణాల మేరకు, ఎలాంటి పర్యావరణ హాని కలగకుండా అత్యంత భద్రతా ప్రమాణాలతో సంబంధిత అధికారుల పర్యవేక్షణలో 27.08.2026న జెయస్ డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ (జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ)లోని నిర్దేశిత మెషినరీలో గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసి ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యస్. ఖాదర్ బాషా ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు డిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ రమేష్ సంబంధిత యస్ ఎచ్ ఒ లు (ఇన్స్పెక్టర్లు డిడిసి కమిటీ సభ్యులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు కిషోర్ రెడ్డి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కృష్ణమూర్తి వి ఆర్ ఒలు పాల్గొన్నరు

## వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన..



**ఆలమూరు ఆగష్టు 27(ప్రజాజ్యోతి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ , నియంత్రణ సంస్థ నేతృత్వంలో గొర్రెల శ్రీనివాస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా గురువారం మండల కేంద్రమైన ఆలమూరు, కొత్తూరు సెంటర్, మడికి ప్రధాన కూరగాయల మార్కెట్ సర్కిల్ నందు వీధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు , చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో గొర్రెల శ్రీనివాస్ కళాజాత బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, దిశ సిఎస్ఓ బుజ్జి బాబు, లింక్ వర్కర్ స్కీమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చెన్నూరు ఆగష్టు 27:** చెన్నూరు మండలంలో గురువారం నాడు కడప ఎంపీ వర్యులు, నిరాడంబరులు, మృదుస్వభావి, దృఢసంకల్పి, వివాదరహితుడు, కడప అభివృద్ధికి ప్రగతి ప్రదాత, మౌలిక వసతుల కల్పనలో నిరంతర శ్రామికుడు, ప్రజాసేవకు నిలువెత్తు రూపం, యువతకు స్ఫూర్తి, ఓర్పు క్రమశిక్షణ కలిగిన నాయకధీరుడు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి గారి 42వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక బీసీ హాస్టల్ లో పండ్ల పంపిణీ, కేకులు కట్ చేసి విద్యార్థులకు, రోగులకు పంచిపెట్టారు. సందర్భంగా మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో కడప నియోజకవర్గ అభివృద్ధికి అవినాష్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఆయన నిరాడంబర శైలి ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించే గుణం ప్రజల్లో ఆయనకు ప్రత్యేక స్థానాన్ని తెచ్చిపెట్టాయని చెప్పారు. మండలంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. చెన్నూరు మండల వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ అవినాష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు మాజీ సర్పంచ్ చంద్ర, ఎంపీటీసీ నాగిరెడ్డి, కే ఓ ఆర్ కాలనీ బాబు, లక్ష్మణ్, బీసీ నాయకులు రామాంజనేయులు, మండల మైనార్టీ నాయకులు హజ్రత్ బాషా తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యతలేని జొన్నాడ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు.

నెల రోజులు కాకముందే గతుకులు.

పైకి ఉబికి వస్తున్న తారు.


స్పందన లేని అధికారులు.

ఇష్టానుసారంగా పనులు ముగిస్తున్న కాంట్రాక్టు సంస్థ.



**ఆలమూరు ఆగష్టు 27(ప్రజాజ్యోతి):**నాణ్యతలేని నిర్మాణం పనులతో ఏర్పాటు చేసిన ఆలమూరు మండలంలోని జొన్నాడ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్లు ఏసిన నెల రోజులు కాకుండానే కుంగిపోతున్నాయి. రోడ్డు నిర్మాణంలో అడుగడుగునా అవినీతి.. గుంతల రూపంలో బయటపడుతోంది.భారీ వాహనాల తాకిడికి తారు తారుమారైపోతోంది. దీంతో గతుకులు ఏర్పడుతున్నాయి.రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ జాగ్రత్తలు తీసుకోకుండా పనులు ముగించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కొత్తగా నిర్మాణం చేసినప్పటికీ ఎప్పటిలాగే గుంతల పరిస్థితి మళ్లీ ఏర్పడిందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి నాణ్యత లోపంతోనే సర్వీస్ రోడ్లు నిర్మించారంటే, ఇంక నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పరిస్థితి ఏమిటని?? పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అతిధి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం.



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 27.** పాలకొల్లులోని ఏ.ఎస్.ఎస్.ఎం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో తెలుగు, కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టుల్లో అతిధి అధ్యాపకుల నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం తెలిపారు. సంబంధిత పీజీ సబ్జెక్టులో లో 55 శాతం ఆపైన మార్కులు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు . పి హెచ్. డి/ నెట్ / ఏ పి సెట్ అదనపు అర్హతలతో పాటు బోధన అనుభవం కలిగి ఐ.సి.టి టూల్స్ ద్వారా ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ విధానం ద్వారా భోదించ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను మరియు సర్టిఫికెట్లను 05-09-2026 వరకు కళాశాల కార్యాలయం నందు అందజేయాలని లేదా మెయిల్ ద్వారా తమ దరఖాస్తులను పంపవచ్చునన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ది.07-09-2026 ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9441866246ను సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి జైలు




**బేతంచెర్ల, ఆగష్టు 27(ప్రజా జ్యోతి)** మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి డోన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జైలు శిక్ష విధించింది. బేతంచెర్ల పోలీస్ స్టేషన్కు సంబంధించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను విచారించిన అనంతరం న్యాయస్థానం గురువారం తీర్పు వెలువరించింది.కోటపేటకు చెందిన సూర్యపోగుల భాస్కర్ (22) మూడు రోజుల జైలు శిక్ష, తాసిల్పేటకు చెందిన బి. విష్ణువర్ధన్ రెడ్డి (31) రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్తో పాటు ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని, న్యాయస్థానం ద్వారా జైలు శిక్ష, జరిమానాలు విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు బాధ్యతగా వ్యవహరించి మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని సూచించారు. తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సీఐ కోరారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు ఎలాంటి వెనుకడుగు వేయరని ఆయన స్పష్టం చేశారు.

## డిస్ట్రిబ్యూటరీ కాలువకు నీటి విడుదల......



**హోళగుంద, ఆగస్టు 27, ప్రజా జ్యోతి న్యూస్:** తుంగభద్ర జలాశయం నుండి విడుదలవుతున్న దిగువ కాలువకు సంబంధించిన 56వ డిస్ట్రిబ్యూటరీ కాలువకు గురువారం శివశంకర్ గౌడ పూజా కార్యక్రమాలు నిర్వహించి నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా శివశంకర్ గౌడ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులలో తుంగభద్ర జలాశయం పై ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు జలాశయం నందు తగిన నీరునిల్వ ఉండటంతో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం అహర్నిశలుగా కృషిచేసి దిగువ కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అందులో భాగంగానే రైతులు నీటిని వృధా చేయకుండా పొదుపు చేసుకోవాల్సిన అవసరముందని అన్నారు.

## మిరాకిల్ మినిస్ట్రీస్ సేవలు అభినందనీయం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

--తిరుమాలిలో 30 మంది పేద దైవ జనులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

--సూతి అప్పలరాజు,పసల సూరిబాబు,చందువోలు రాజా,సూతి ప్రభాకర్తో కలిసి సైకిళ్ల పంపిణీ ప్రారంభించిన ఎంపీపీ బుజ్జి..



**కాకినాడ జిల్లా ఆగష్టు 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**పేద దైవ జనులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో మిరాకిల్ మినిస్ట్రీస్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మినిస్ట్రీస్ అధినేత ప్రవీణ్ పాల్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో 30 మంది దైవ జనులకు ఉచితంగా సైకిళ్లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,గ్రామ టీడీపీ నాయకులు ఏలేశ్వరం సొసైటీ చైర్మన్ సూతి అప్పలరాజు,ఎంపీటీసీ సభ్యుడు పసల సూరిబాబు,గ్రామ టీడీపీ అధ్యక్షుడు చందువోలు రాజా,యువ నాయకుడు సూతి ప్రభాకర్తో కలిసి సైకిళ్ల పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ పేద దైవ జనులకు సహాయం అందించాలనే లక్ష్యంతో మిరాకిల్ మినిస్ట్రీస్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.భవిష్యత్తులో దైవ జనులు ప్రవీణ్ పాల్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర సత్యనారాయణ,దైవ సేవకులు జాన్ విల్సన్ బాబు,కుంపట్ల పాల్ ప్రసాద్,పి ప్రకాష్ పాల్,ఎస్ ఎలేజా,పి లలిత కుమారి,పి సంకీర్తన పాల్,ఏబీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపూడిలో ఉచిత పశు వైద్య శిబిరం




**శంఖవరం, ఆగస్టు 27: (ప్రజాజ్యోతి న్యూస్)** మండలంలో గల నెల్లిపూడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్తిపాడు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మని రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు బద్ది రామారావు మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా నెల్లిపూడిలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శంఖవరం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు పశుగ్రాస సాగు చేపట్టాలని, ప్రభుత్వం అందించే పశుగ్రాస విత్తనాలను పొలాల్లో నాటి గ్రాస కొరతను నివారించాలని సూచించారు.ఈ శిబిరంలో 68 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే 600కు పైగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు బద్ది రమణ, మండల తెలుగుదేశం ప్రెసిడెంట్ ఈగల దేవుళ్ళు, ఓలేటి లక్ష్మీనారాయణ, త్రిమూర్తులు, జనసేన నాయకులు తలపంటి బుజ్జి, కూటమి నాయకులు, పశు వైద్యాధికారి డాక్టర్ కాకర్ల ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ఎంఎంఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక - అధ్యక్షురాలిగా గడ్డం బుల్లెమ్మ



**శంఖవరం ఆగస్టు 27 (ప్రజా జ్యోతి న్యూస్)** మహాజన నేత పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాజన మహిళా మండలి, మాదిగ మహిళా సమాఖ్య సంయుక్త సమావేశం రాజానగరం ఎండోమెంట్ దేవాలయ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి జాతీయ, రాష్ట్ర మహిళా నాయకత్వం హాజరైంది. జాతీయ కోర్ కమిటీ చైర్మన్ చౌటుపల్లి విజయ మాదిగ, జాతీయ అధ్యక్షురాలు నంబూరి తబిత మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణెమ్మ మాదిగ, రాష్ట్ర అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి యద్దనపూడి జ్యోతి మాదిగ, జాతీయ అధ్యక్షురాలు జెపి లత మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి ఆలపాటి కరుణ మాదిగ, రాష్ట్ర అధ్యక్షురాలు నూక జానకి మాల, రాష్ట్ర అధికార ప్రతినిధి డాకూరి శిరీష డెక్కలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఇచ్చే ఆదేశాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉండాలని, కాకినాడ జిల్లాలో మహిళా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, సెప్టెంబర్ తొమ్మిదిన జరిగే వరంగల్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**కాకినాడ జిల్లా ఎంఎంఎస్ నూతన కమిటీ:**

అధ్యక్షురాలు - గడ్డం బుల్లెమ్మ, అధికార ప్రతినిధి - గంపల లక్ష్మి, ప్రధాన కార్యదర్శి - ఇందన కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలు - మోటూరి లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ - కాకాడ కృష్ణవేణి, ప్రచార కార్యదర్శి - ఆకుమర్తి దుర్గ, కార్యదర్శులు - మల్లవరపు పద్మ, తాతపూడి శాంతి. నూతన కమిటీకి కాకినాడ జిల్లా ఇన్చార్జి పసుపులేటి చిన్నబాబు మాదిగ, రాజమండ్రి జిల్లా ఇన్చార్జి బయ్యారు రాజేష్ రావు మాదిగ, కోనసీమ జిల్లా ఇన్చార్జి డాన్ సూరి మాదిగ అభినందనలు తెలిపారు.

# ఢిల్లీ లో జరిగే మహాసభ ను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య



**వేలేరుపాడు : ఆగస్టు 27 వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, రైతాంగ, గిరిజన కార్మిక , వ్యవసాయ వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ ఒకటో తేదీన ఢిల్లీలో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న మహా ర్యాలీ మరియు బహిరంగ సభను జయప్రదం చేయవలసిందిగా సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వేలేరుపాడు మండలం భూదేవి పేటలో మండల సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం రామవరం మాజీ సర్పంచి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. మండలం నుంచి చలో ఢిల్లీ కార్యక్రమం నకు సిపిఐ మరియు ప్రజా సంఘం నుంచి కార్యకర్తలు వెళ్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఆగస్టు 6 నుండి 15 వరకు సిపిఐ చేపట్టిన ప్రచార ఆందోళన--పాదయాత్ర కార్యక్రమం జిల్లాలో జయప్రదంగా జరిగిందని తెలిపారు. ఆగస్టు 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజాసంఘాల ఆందోళన కార్యక్రమాలు ఏలూరు జిల్లాలో మంచిగా జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధిక ధరలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, దేశ ప్రజాస్వామ్యం మరియు లౌకిక రాజ్యాంగము రక్షణ కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, రైతుల ఆత్మహత్యల నివారణకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, విదేశాల్లో ములుగుతున్న నల్లధనాన్ని దేశానికి రప్పించి ప్రతి పేదవాని కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తానన్న కేంద్ర ప్రభుత్వం వాగ్దానాన్ని అమలు చేయాలని ఈ ప్రాంతంలో పెద్దవాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో సెప్టెంబర్ ఒకటో తేదీన రామ్ లీలా మైదానంలో జరుగుతున్న మహా ర్యాలీ మరియు బహిరంగ సభ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జేవి రమణ రాజు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, పిట్టా వీరయ్య, గోలిమే బాల యేసు, కరటం వెంకటేశ్వరావు బంధం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# గొల్లప్రోలులో పవన్ కళ్యాణ్ 'రాఖీ' కానుక 198 మంది ఆడపడుచులకు పట్టుచీరల పంపిణీ!





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి)** రక్తసంబంధం లేకపోయినా రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తన సొంత అక్కాచెల్లెలిగా భావించే మనసున్న మహారాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు ఆడపడుచులకు ఆయన అద్భుతమైన సర్ప్రైజ్ గిఫ్ట్ పంపించారు. పట్టణంలో వితంతు పింఛన్లు పొందుతున్న 20 నుండి 45 సంవత్సరాల లోపు వయసున్న 198 మంది మహిళలను తన సొంత తోబుట్టువులుగా భావించి, వారికి రాఖీ పౌర్ణమి కానుకగా పవన్ కళ్యాణ్ పట్టుచీరలను బహుమతిగా పంపారు. డిప్యూటీ సీఎం పంపిన ఈ 198 పట్టుచీరలు ఇప్పటికే గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నాయి. మున్సిపల్ కార్యాలయానికి చేరిన పట్టుచీరలను మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి స్వయంగా పరిశీలించారు. శుక్రవారం ఉదయం ఈ చీరలను లబ్ధిదారులకు క్రమపద్ధతిలో పంపిణీ చేయడానికి సిబ్బందితో ఆమె ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆశయానికి అనుగుణంగా, ఏ ఒక్క ఆడపడుచుకు ఇబ్బంది కలగకుండా, అర్హులైన అందరికీ సక్రమంగా ఈ కానుకలు అందేలా చూడాలని కమిషనర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కష్టాల్లో ఉన్న ఆడబిడ్డలను కనిపెట్టుకుంటూ, పండుగ వేళ వారికి అండగా నిలిచిన జనసేనాని పవన్ కళ్యాణ్ పెద్ద మనసుకు గొల్లప్రోలు ప్రజలు, మహిళలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. "ఆడబిడ్డల కన్నీళ్లు తుడిచే అన్న దొరికాడు.. జై జనసేన" అంటూ పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కడారి తమ్మయ్య నాయుడు కమిషనర్ దివిజ సంపతి, బలిరెడ్డి గంగ బాబు కోసిరెడ్డి సూరిబాబు నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ మేనేజర్ సర్వేశ్వరరావు అసిస్టెంట్ ఇంజనీర్ ఎండి అలీషా కార్యాలయ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో ఘనంగా కాపు లెజెండ్ మాదేపల్లి రంగబాబు 11వ వర్ధంతి

### సేవా స్ఫూర్తికి ప్రతీకగా రంగబాబు..
### ఆశయ సాధనే నిజమైన నివాళి: టీడీపీ నాయకులు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ రాజకీయ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న కీర్తిశేషులు మాదేపల్లి రంగబాబు 11వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా, కాపు సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా, నిరుపేదలకు అండగా నిలిచిన సేవామూర్తిగా రంగబాబును ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు స్మరించుకున్నారు. మెయిన్‌రోడ్డులో ఉన్న మాదేపల్లి రంగబాబు విగ్రహం వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తరలివచ్చారు. ముందుగా రంగబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు నాయకులు మాట్లాడారు. మాదేపల్లి రంగబాబు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ కార్యకర్తలకు అండగా నిలిచారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. గొల్లప్రోలు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై ఆయన చూపిన శ్రద్ధను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం, పేదల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేయడం రంగబాబు ప్రత్యేకతగా నాయకులు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ వారి అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు. కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి మాదేపల్లి రంగబాబు చేసిన సేవలను నాయకులు ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు. సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. రంగబాబు కేవలం ఒక రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని, ఆయనను అభిమానించే వారి సంఖ్యే ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనమని అన్నారు. "మాదేపల్లి రంగబాబు చూపిన బాటలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రజలకు సేవ చేయాలనే ఆయన స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. రంగబాబు సేవలను స్మరించుకోవడం ఒక్కరోజుకే పరిమితం కాకుండా, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఆయన సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మాదేపల్లి రంగబాబు జ్ఞాపకార్థం పండ్లు పంపిణీ చేశారు. రంగబాబు సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ పేదలకు సహాయం చేయడం ద్వారా ఆయనకు నివాళులర్పించామని నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా ..విగ్రహం వద్దకు వచ్చిన అభిమానులు రంగబాబు సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనకు ఘన నివాళులర్పించారు. పలువురు అభిమానులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుల సేవలు తరాలు మారినా చిరస్థాయిగా నిలిచిపోతాయని, మాదేపల్లి రంగబాబు ప్రజాసేవా స్ఫూర్తి గొల్లప్రోలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ,మాదేపల్లి వినీల్ వర్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ శీరం మాణిక్యం,టీడీపి నాయకులు కడారి బాబ్జి,బసా సత్య నారాయణ,దువ్వా తాతాజీ, ఏలేరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు ఇంధన శ్రీను,మాజీ కౌన్సిలర్ గుళ్ల సుబ్బయ్య,పర్వత కొండయ్య,చేదులూరి మాణిక్యం, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం,





**డోన్ ( ప్రజా జ్యోతి )ఆగస్టు 27** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.ప్రజలు వారి సమస్యలు అర్జీరూపంలో డోన్ శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి విన్నవించుకోవడం జరిగినది నీటి సరఫరా, సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సమస్యలు, రైతులు గ్రామాలలో పడుతున్న బాధలు, నిరుద్యోగ సమస్యలు, సదుపాయాలు గురించిప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు.ఎమ్మెల్యేప్రతి వినతిని శ్రద్ధగా విని, అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను డైరెక్టుగా నాకు తెలియజేయవచ్చని తెలిపారు,వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ప్రజలు బాగోగులు ఎప్పటికీ మరిచిపోదని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు,

## నాయుడు ఫ్రూట్స్ హోల్‌సేల్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా ఆగస్టు 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట-ఏలేశ్వరం రోడ్డులోని వేబిడ్జ్ ఎదురుగా శ్రీ సాయి బాలాజీ షాపింగ్ కాంప్లెక్స్‌లో లావేటి నాయుడు,సత్తిబాబు బ్రదర్స్ ఏర్పాటు చేసిన నాయుడు ఫ్రూట్స్ హోల్‌సేల్ షాప్‌ను గురువారం జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ బోర్డు సభ్యుడు,టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నవరం సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని అందజేసి,వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో పాటు కార్యక్రమానికి హాజరైన అతిథులను లావేటి నాయుడు బ్రదర్స్ ఘనంగా సత్కరించారు. తమ దుకాణంలో అన్ని రకాల పండ్లు హోల్‌సేల్,రిటైల్ ధరలకు అందుబాటులో ఉంటాయని లావేటి నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌వీఎస్ అప్పలరాజు,జీను మణిబాబు,మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు,పాలచర్ల నాగేంద్ర చౌదరి,పాండ్రంగి రాంబాబు,వేములకొండ జోగారావు,జగ్గంపేట ఎస్సై టి రఘునాథరావు తదితరులు పాల్గొని ఆశీస్సులు అందించారు

## నాగ విజయప్ప మృతి టీడీపీకి తీరని లోటు కోట్ల సుజాతమ్మ



**బేతంచెర్ల:ఆగస్టు 27,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలంలోని ఎంబాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నాగ విజయప్ప మృతి పట్ల డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి, గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. విజయప్ప మృతి విషయం తెలుసుకున్న కోట్ల సుజాతమ్మ ఎంబాయి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. నాగ విజయప్ప తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేసిన సేవలను ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ గుర్తు చేసుకున్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని కోట్ల సుజాతమ్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ , శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఉప సభాపతిని కలిసిన డీఆర్ఓ గ్లోరియా



**భీమవరం ఆగస్టు 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం జిల్లా రెవెన్యూ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి. గ్లోరియా గురువారం రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఆర్ఓ గ్లోరియా ఉప సభాపతిని కలిసి తన బాధ్యతల స్వీకరణ సందర్భంగా మర్యాదపూర్వకంగా పరిచయం చేసుకున్నారు. జిల్లా పరిపాలనకు సంబంధించిన అంశాలపై ఇరువురూ చర్చించారు.

# గజ్జహళ్లిలో ఘనంగా ఈరణ్ణ బావి విగ్రహ ప్రతిష్ఠాపన





**రూ.24 వేల విరాళం అందించిన టీడీపీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్**

**హోళగుంద, ఆగస్టు 27, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని గజ్జహళ్లి గ్రామంలో ఈరణ్ణ బావి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈబీజీ గోవింద్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈరణ్ణ బావి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రూ.24,000 విరాళాన్ని అందించారు. అనంతరం గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఈబీజీ గోవింద్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఆలయ పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ, ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్న ఆయనకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రిస్వామి, బుడగజంగాల రామాంజిని, రాఘవేంద్ర, కన్నయ్య, ఆలం, షేక్షావలి, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ మెడికవర్ హాస్పిటల్‌లో హై-రిస్క్ ప్రెగ్నెన్సీ కేసు విజయవంతం





## తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడిన వైద్యులు

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** మెడికవర్ హాస్పిటల్స్‌లోని 'ఉమెన్ & చైల్డ్' విభాగం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్యులు ఒక క్లిష్టమైన హై-రిస్క్ ప్రెగ్నెన్సీ కేసును విజయవంతంగా పూర్తి చేసి, తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడారు. ఈ మేరకు గురువారం ఆసుపత్రి వైద్య బృందం వివరాలను వెల్లడించింది. ఇటీవల 7.5 నెలల గర్భంతో తీవ్రమైన హై-రిస్క్ పరిస్థితుల్లో ఉన్న ఒక గర్భిణి మెడికవర్ ఆసుపత్రిలో చేరారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డా. లక్ష్మీ ప్రవీణ బి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఆమెను నిరంతరం పర్యవేక్షించి, అత్యవసరంగా ప్రసవం నిర్వహించింది. నెలలు నిండకుండానే జన్మించిన శిశువు పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే నియోనాటల్ ఐసీయూ కు తరలించారు. పీడియాట్రిషియన్ డా. వి. సుబ్బారావు ఆధ్వర్యంలో శిశువుకు వెంటిలేటర్ సపోర్ట్, ఐసీడీ ట్యూబ్ వంటి అత్యవసర చికిత్సలతో పాటు నిరంతర సంరక్షణ అందించారు. వైద్య బృందం అందించిన మెరుగైన చికిత్సతో శిశువు ఆరోగ్యం పూర్తిగా కోలుకుంది. 15 రోజుల చికిత్స అనంతరం తల్లీబిడ్డలను సంపూర్ణ ఆరోగ్యంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా గైనకాలజిస్టులు డా. లక్ష్మీ ప్రవీణ, డా. కస్తూరిబాయి వెలగ, డా. సుజన నిమ్మకాయల, డా. శ్రావణి సాక్షి మాట్లాడుతూ.. హై-రిస్క్ ప్రెగ్నెన్సీలలో రెగ్యులర్ చెకప్‌లు, సరైన సమయంలో తీసుకునే వైద్య నిర్ణయాలు తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడటంలో కీలకమని పేర్కొన్నారు. పీడియాట్రిషియన్లు డా. వి. సుబ్బారావు డా. రవి అంగర మాట్లాడుతూ.. ప్రీమేచ్యూర్ బేబీలకు అత్యాధునిక ఎన్ఐసీయూ పర్యవేక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ నందికోళ్ల ఆంజనేయస్వామి (అంజిబాబు) మాట్లాడుతూ.. ఏడాది కాలంగా మహిళలు, చిన్నారులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కాకినాడ పరిసర ప్రాంత ప్రజలకు మరిన్ని నాణ్యమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# సమాచారం!.. ఐ.టి.డి.ఏ.ప్రాజెక్టు అధికారి!..

**చింతూరు, వరరామచంద్రాపురం, కూనవరం, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి ప్రతినిధులు)**ఆర్ ఆర్ ప్యాకేజీ చెల్లింపుల కోసం బ్యాంకు ఖాతాలులేని పీ.డీ.ఎఫ్,లకు ప్రత్యేక బ్యాంకుఖాతా శిబిరాలు, పోలవరంప్రాజెక్టు పునరావాసం మరియు పునరావాస ప్యాకేజీ (ఆర్‌డఆర్ ప్యాకేజీ) చెల్లింపులకు సంబంధించి కూనవరం,వీఆర్ పురం,చింతూరు,మండలాలకు చెందిన కొంతమంది ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల (పి.డి.ఎఫ్.ఎస్,) బ్యాంకు ఖాతా వివరాలు అందుబాటులో లేవని గుర్తించడం జరిగింది. ఈనేపథ్యంలో, ప్రాజెక్టు అధికారి, ఐ.టీ.డీ.ఏ,చింతూరు ఆదేశాల మేరకు కూనవరం,వీ.ఆర్ పురం,చింతూరు మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక బ్యాంకు ఖాతా శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి మండల కేంద్రంలో,ఆర్‌డఆర్, విభాగానికి చెందిన ఇద్దరు సిబ్బందితో పాటు బ్యాంకు ప్రతినిధులు/ బ్యాంకర్లు కూడా శిబిరంలో అందుబాటులో ఉండి,బ్యాంకు ఖాతాలు లేని పీ.డీ.ఎఫ్,లకు కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించేందుకు అవసరమైన సహకారం అందిస్తారు.




**ఈశిబిరాల నిర్వహణ కోసం!..**

కూనవరం, మండలానికి,ఎమ్ ప్రవీణ్,(మొబైల్ నంబర్: 8184948012), వీ.ఆర్.పురం మండలానికి,కె రామకృష్ణ (మొబైల్ నంబర్: 9948214414),చింతూరు మండలానికి,కె రాంబాబు, (మొబైల్ నంబర్: 8185808257)లను,ఆర్‌డఆర్ విభాగం ఇన్‌చార్జ్‌లుగా నియమించడం జరిగింది.

**పైసిబ్బంది సంబంధిత మండల తహసీల్దార్ కార్యాలయంలో!..**

తహసీల్దార్,నిర్వహించే బ్యాంకు ఖాతా శిబిరంలో అందుబాటులో ఉండి,గ్రామాలవారీగా బ్యాంకు ఖాతాలు లేని పీ.డీ.ఎఫ్,ల జాబితా ప్రకారం వారితో సమన్వయం చేసి,అవసరమైన పత్రాలను స్వీకరించి,కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకునే ప్రక్రియలో సహకరిస్తారు.

**కావాల్సిన పత్రాలు!..**

పీడీఎఫ్‌లు తీసుకురావాల్సిన అవసరమైన పత్రాలుకొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవాల్సిన ప్రతి పీడీఎఫ్ తప్పనిసరిగా క్రింది పత్రాలు/వివరాలను వెంట తీసుకురావాలి

1. ఆధార్ కార్డు
2. ఆధార్ కార్డుకు రిజిస్టర్ చేయబడిన మొబైల్ నంబర్ కలిగిన మొబైల్ ఫోన్
3. బ్యాంకు నిబంధనల మేరకు అవసరమైన ఇతర కె.వై.సి పత్రాలు ఆధార్ కార్డుకు రిజిస్టర్ చేయబడిన మొబైల్ నంబర్ పీడీఎఫ్ వద్ద తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. బ్యాంకు ఖాతా ప్రారంభించే సమయంలో అవసరమైన, ఓ.టి.పి, ధృవీకరణ కోసం ఈ మొబైల్ నంబర్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. కూనవరం,వీఆర్ పురం మరియు చింతూరు మండలాలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలు లేని పీడీఎఫ్‌ల గ్రామాలవారీ జాబితాను ఈ ప్రెస్ నోట్‌కు అనుబంధంగా జత చేయడంజరిగింది. సంబంధిత పీడీఎఫ్‌లు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకుని,సంబంధిత మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరై కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవాలి.

**చివరి తేదీ: 29.08.2026!..**

కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవాల్సిన పీడీఎఫ్‌లు 29.08.2026 లోపు తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత, ఆర్‌డఆర్ విభాగం సిబ్బందికి సమర్పించాలి. నిర్ణయించిన గడువులోపు బ్యాంకు ఖాతావివరాలుసమర్పించకపోతే ఆర్‌డఆర్ ప్యాకేజీ చెల్లింపుల ప్రక్రియలో జాప్యం జరిగే అవకాశం ఉన్నందున, సంబంధిత పీడీఎఫ్‌లు ఈ విషయాన్ని గమనించి, గడువులోపు అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. అందువల్ల, జాబితాలో ఉన్న బ్యాంకు ఖాతాలు లేని పీడీఎఫ్‌లందరూ ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, 29.08.2026 లోపు సంబంధిత మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరై కొత్త బ్యాంకు ఖాతా ప్రారంభించుకుని, అవసరమైన బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాలని ప్రాజెక్టు అధికారి,ఐటీడీఏ చింతూరు కోరారు.

## పదిహేను లీటర్ల నాటు సారా స్వాధీనం

**వేలేరుపాడు : 27 ఆగస్ట్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు మండలం మేడేపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన మోసం వీరమ్మ (66) అనే మహిళ వద్ద నుండి పదిహేను లీటర్ల నాటు సారా ను స్వాధినం చేసుకున్నట్లు ఎస్ఐ పి, నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు, మేడేపల్లి లోని స్థానిక పొలాల మీదుగా నాటు సారాను ఒక మహిళ తీసుకు వస్తున్నట్లు సమాచారం అందడంతో ఆమెను అదుపులోకి తీసుకుని, సారాను స్వాధినం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలియజేసారు.

## ప్రజాసేవలో పోలీస్ విధులు కీలకం

– ఎస్పీ



**బాపట్ల, ఆగస్టు 27 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** పోలీస్ శాఖలో విలీనం కానున్న స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు మహిళా పోలీసులకు విధులపై జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ సూచనలు చేశారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పోలీస్ శాఖలో వారి బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సేవలపై వివరించారు. పోలీస్ విధుల్లో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకమని ఎస్పీ పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు వాటిని ఎదుర్కొనే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది వివిధ విభాగాల్లో సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సానుకూలంగా మెలుగుతూ విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. స్వర్ణ గ్రామ, వార్డు మహిళా పోలీసుల విధులకు, పోలీస్ శాఖ బాధ్యతలకు వ్యత్యాసం ఉన్నందున ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం పోలీస్ శాఖలో లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాధ్యతాయుతంగా పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, ఏఓ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.పాలెంలో నేడు ప్రజా సమస్యల పై ప్రత్యేక వేదిక



**బాపట్ల ఆగస్టు 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు పి.వి.పాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నారు. బాపట్ల నియోజకవర్గంలోని అన్ని శాఖల మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫిర్యాదుల కోసం 1100 నంబర్‌కు, మీకోసం.ఏపీ .గవర్నమెంట్.ఇన్,వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కిస్తే చర్యలు-సీఐ ఎన్ రమేష్

**--పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్**



**కాకినాడ జిల్లా ఆగస్టు 27 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించకుండా,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు కాకినాడ ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాల ప్రమాదం పెరుగుతుందని పోలీసులు సూచించారు. ఆటో వెనుక వైపు,డ్రైవర్‌కు ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ప్రయాణించరాదని స్పష్టం చేశారు. పెద్దలకు సంబంధించి ఆటో సామర్థ్యం 3+1కు మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని,పాఠశాల విద్యార్థులను 6+1కు మించి తరలించరాదని సూచించారు. ఆటో డ్రైవర్‌కు కుడివైపు ఉన్న తలుపును ఎల్లప్పుడూ మూసి ఉంచాలని,ఇరువైపులా వెనుక వీక్షణ అద్దాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వాహనాలను అతివేగంగా నడపడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని,డ్రైవర్లు నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు,సూచనలు పాటించని ఆటో డ్రైవర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్-1 సీఐ ఎన్. రమేష్,టీఎస్ఐ పి.కిషోర్ కుమార్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణులకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలి



**బాపట్ల ఆగస్టు 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమని బాపట్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలోని సాయి ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను గురువారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కోనా రఘుపతి, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులో ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

-పి డి ఎస్ యు-



**బుట్టాయగూడెం ఆగష్టు 27((ప్రజాజ్యోతి):-** పాలిటెక్నిక్ కళాశాలకు సిబ్బందిని నియమించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఈ భూషణం జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ అన్నారు.మండలంలోని కోట రామచంద్రాపురం ఐటిడిఎ కార్యాలయం దగ్గర ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను గురువారం పిడిఎస్యు ఆధ్వర్యంలో పరిశీలించి కళాశాలకు అధ్యాపకులను నియమించాలని,శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ భూషణం,జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలకు సిబ్బందిని నియమించకపోవడం వలన తరగతులు బోధన జరగడం లేదన్నారు. మొదటి కౌన్సిలింగ్ లో సీటు వచ్చినా ఇక్కడి కళాశాల వాతావరణ పరిస్థితులను చూసి భయపడిపోయి రెండవ కౌన్సిలింగ్ లో వేరొక చోటకు జాయిన్ అయ్యి వెళ్ళిపోతు న్నారని అన్నారు. ఇక్కడ తాత్కాలిక పాలిటెక్నిక్ కళాశాల బోర్డు, బిల్డింగ్ ఉన్నప్పటికీ తరగతులు నిర్వహణ శూన్యం అన్నారు.ఐటిడిఎ పిఓ,డిడి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని వారు విమర్శించారు.దీనివలన ఏజెన్సీ గిరిజన విద్యార్థులు అందుబాటులో పాలిటెక్నిక్ విద్యను అభ్యసించలేకపోతున్నారన్నారు. గిరిజన విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంద న్నారు.దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధ్యాపక సిబ్బందిని నియమించి తరగతులు నడిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 5 ఎకరాల స్థలము కేటాయించి పర్మినెంట్ బిల్డింగులు కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఎ పిఓ, స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## కౌతాళంలో ఘనంగా మిలాద్ ఉన్-నబీ వేడుకలు

:-12 రోజుల శ్రమ మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు సక్సెస్,



**కౌతాళం ఆగష్టు 27 ప్రజా జ్యోతి** కౌతాళం కేంద్రంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కౌతాళం సున్ని జామియా మసీదు నుండి సంబంధం ఏర్పారుచుకున్న మీలాద్ కమిటీ,ఎవ్వరికి సంబంధం లేకుండా మసీదు ముత్తవల్లీలు గాని మసీదు మౌజన్ల గాని సంబంధం లేకుండా కేవలం తమకు ఇచ్చిన చందాను పూచ్చుకొని ప్రతి సంవత్సరం తమ సొంత ఖర్చులతో మీలాద్ కమిటీ అందరికి కలుపుకొని ప్రతి సంవత్సరం లాగే సొంతంగా ఈ సంవత్సరం కూడా 12 రోజుల నుండి శ్రమించి బయనులు పెట్టి అన్నదానం సేవ చేస్తూ అలాగే సున్ని మసీద్ మరియు ఏరియా ను లైటింగ్ లో అలంకరణ చేసి ఈ వేడుకలు సక్సెస్ చేసి ప్రజలతో సంతోషం అభిమానం పంచుకున్నారు, కౌతాళంలో మహమ్మద్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్-ఉన్-నబీ వేడుకలను కౌతాళం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా అసర్ నమాజ్ అనంతరం సున్నీ మసీదు ఆధ్వర్యంలో మిలాద్-ఉన్-నబీ కార్యక్రమాన్ని నిర్వహించి, ఇస్లామిక్ జెండాకు ఫాతిహాలు తక్బీర్లు నారే తక్బీర్ అల్లహుక్బర్ నినాద

# సుదీర్ఘంగా22 ఏళ్ళనిరీక్షణకు తెర!..

### ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ద్వారా సోలార్ విద్యుత్ వెలుగులు!..

### హర్షంవ్యక్తంచేసిన రెండు మండలాల ప్రజలు!..జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి!..ఎం.పి.పి.కారం లక్ష్మీ!..

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..







**వి.ఆర్.పురం,ఆగస్టు27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** సుదీర్ఘంగా 22ఏళ్ళ నిరీక్షణకు ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ఆధ్వర్యంలో శబరి, గోదావరి, సంఘమ భారీ వంతెనపై సోలార్ వెలుగులు జిగేల్, జిగేల్, మంటూ పండు వెన్నెల్లో ఉన్న అనుభూతిని కలిగించాయని, దీని సహకారానికి నేనున్నానంటూ సహకరించిన సంస్థ చైర్మన్, ఆంద్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు,ఉండవల్లి గాంధీబాబు సేవలు మరువ లేనివని, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,ఎం.పి.పి,కారం లక్ష్మీ, స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం, శబరినది, వంతెన పై, రేఖపల్లి సచివాలయ పరిధిలోని కె.జి.బి.వి, పాఠశాలలో, మినీ గురుకులం, స్కూల్ నందు, రేఖపల్లి నూతన పోలీస్ స్టేషన్, తహసీల్దార్, కార్యాలయంలో, లాంఛనంగా సోలార్ విద్యుత్ లైట్స్ ను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ సభ్యులు, ఉండవల్లి గాంధీబాబు, మాట్లాడుతూ, ప్రతీరోజూ వందలాది వాహానాలు,వేలాదిమంది ప్రజలు, పదుల సంఖ్యలో బస్సులు,ద్విచక్ర వాహనాలు, మ్యూజిక్‌లు, ఆటోలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో వాహనాలు తిరిగే ఈ వంతెనపై సోలార్ లైట్స్ ఏర్పాటు ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ద్వారా ఏర్పాటుచేయడం అద్భుతమైన కార్యక్రమంగా ఉందని సూచించారు. చిమ్మచీకట్లో వెలుగులు అందించడం రెండు మండలాల, కూనవరం, వరరామచంద్రా పురం, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆశా భావం వ్యక్తం చేశారు. పాదచారులకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఈ సోలార్ లైటింగ్ సిస్టంతో ఉదయం,సాయంత్రం,వాక్ చేసే వారికి వంతెనపై రహదారి వెలుగులతో ఉంటుందని తెలిపారు.ఈసోలార్ విద్యుత్ ప్రారంభ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎం.పి.డి. వో, ఇమ్మానియల్,ఎం.పి.టి.సి పూనెం ప్రదీప్ కుమార్,మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, భారతీయజనతా పార్టీనాయకులు నోముల రామారావు,వై.కా.పా కన్వీనర్ మాధిరెడ్డి సత్తిబాబు, చిక్కాల బాలకృష్ణ, (బాలు)బొడ్డు సత్యనారాయణ, సి.పి.ఎం, పార్టీ నాయకులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య రెండు మండలాల పార్టీ నాయకులు, అధికారులు, ఏ.ఎస్.డి.ఎస్, సంస్థ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల గోడు పట్టదా..?

### పోలవరం విలీన మండలాల సమస్యలపై సీపీఐ సమరశంఖం

### చింతూరు ఐటీడీఏ ఎదుట సీపీఐ ధర్నా పరిహారం, రుణమాఫీ, పింఛన్లు, ఎరువులు అందించాలని డిమాండ్







**చింతూరు, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**పోలవరం ప్రాజెక్టు కారణంగా విలీనం చేసిన నాలుగు మండలాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం చింతూరులోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వాల్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడు తూ ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండ లాల్లో పోలవరం ప్రాజెక్టు కారణంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎటపాక మండలం లోని ముంపు భూములకు పరిహారం విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి 45o కాంటూర్ వరకు నిధులు ఇస్తామని కేంద్రం చెబుతూ, పరిహారం మాత్రం 41o కాంటూర్ వరకు మాత్రమే ఇస్తామని పార్లమెంటులో ప్రకటించడం బాధాకరమన్నారు. రెండేళ్ల క్రితం పంట నష్టానికి సంబంధించిన ముంపు భూములపై గ్రామసభలు నిర్వహించి నోటిఫికేషన్ ఇచ్చినా ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదని తెలిపారు. నోటిఫికేషన్ లో ఉన్న భూములకు పట్టాల మార్పిడి సాధ్యం కాదని అధికారులు చెబుతున్న నేపథ్యంలో మృతి చెందిన రైతుల వారసులకు అన్నదాత సుఖీభవ పథకం అందడం లేదన్నారు. అటువంటి రైతులకు గతంలో మాదిరిగానే ఆన్‌లైన్ ద్వారా అన్నదాత సుఖీభవ వర్తింపజేయడంతో పాటు యూరియా, డీఏపీ వంటి ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండలాల్లో పట్టా భూములకు పరిహారం ఇచ్చిన విధంగానే అసైన్డ్, పోడు భూములకు కూడా పరిహారం చెల్లించాలని కోరారు. గ్రామాల ను ఖాళీ చేయించే రోజును కటాఫ్ తేదీగా నిర్ణయించి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎటపాక మండలంలోని ముంపు భూములు, గ్రామాలకు కాంటూర్ స్థాయితో సంబంధం లేకుండా పరిహారం అందించాలని కోరారు. భద్రాచలాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామ పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయా గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలన్న డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. లక్ష్మీపురం, కన్నాపురం, పాలమడుగు, పట్టుచీర తదితర సరిహద్దు గ్రామాల్లో పోడు భూములు తెలంగాణ పరిధిలో ఉండటంతో పట్టాలు పొందలేక ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో 2027లో నీటిని నిల్వ చేస్తామని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో ఎంత అడు గుల వరకు నీటిని నిల్వ చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం, వేసవి, శీతాకాలాల్లో గోదావరిలో నీటి మట్టాలు ఎంత ఉంటాయో ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న సమయంలో ఈ నాలుగు మండలాల్లో గిరిజన, గిరిజనేతర పేదలకు పక్కా ఇళ్లు మంజూరు చేసిన విధంగానే ప్రస్తుతం కూడా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. గత రెండున్నరేళ్లలో మరణించిన అర్హులైన వారి కుటుంబాలకు ఎన్టీఆర్ బీమా కింద రూ.2 లక్షలు చెల్లించాలని, ముంపు మండలాల రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం బ్యాక్‌వాటర్ కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, 45o కాంటూర్ పరిధిలోని ముంపు గ్రామాల ప్రజలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన 18 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున ఆర్థిక సాయం పథకాన్ని అమలు చేయకపోవడంతో ఇప్పటివరకు రావాల్సిన 26 నెలలకు రూ.39 వేల చొప్పున వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు హామీ ఇచ్చిన రూ.3 వేల నిరుద్యోగ భృతిని కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. ఎటపాక మండలం అచ్చుతాపురం వద్ద వాగు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు మరమ్మతులు చేపట్టాలని, పట్టా పుస్తకాల్లో భూమి ఉండి ఆన్‌లైన్‌లో 1బీ నమోదు కాని రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని కోరారు. గుండాల నుంచి కూనవరం వరకు వరదల కారణంగా దెబ్బతిన్న రహదారిని పూర్తిగా పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. డ్వాక్రా సంఘాల్లో ఏళ్లుగా కొనసాగుతున్న మహిళలకు 60 ఏళ్లు నిండిన తర్వాత బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రజాప్రతినిధులు 80 ఏళ్ల వయసులోనూ పనిచేసే అవకాశం ఉన్నప్పుడు డ్వాక్రా మహిళలకు 60 ఏళ్లకే రుణాలు నిలిపివేయడం అన్యాయమని పేర్కొన్నారు. మహిళలకు 75 ఏళ్ల వరకు బ్యాంకు రుణాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విలీన మండలాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ, డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్‌రావు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము, ఎటపాక సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, కూనవరం మండల కార్యదర్శి లంబూ శ్రీనివాసరావు, వి.ఆర్.పురం మండల నాయకులు కర్నాటి ఏసు, డివిజన్ కార్యవర్గ సభ్యులు జుత్తుక సూర్యచంద్రరావు, చింతూరు సీపీఐ మండల కార్యదర్శి తుర్రం మురళి, నాయకులు ఎస్కే రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలేటి స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలుగా ఎన్నికైన రమాదేవికి సన్మానం



**ప్యాపిలి (ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 27** ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ లక్ష్మీ మద్దిలేటి నారసింహ స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యురాలుగా మండల పరిధిలోని వెంకటాంపల్లి గ్రామానికి చెందిన ఎలకపెంట చిన్న తిమ్మప్ప గారి భార్య ఎలకపెంట రమాదేవి గారు ఎన్నికైన సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కుల సంఘం నాయకులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక దళిత మహిళకు ప్రముఖ వైష్ణవక్షేత్రమైన శ్రీ లక్ష్మీ మద్దిలేటి నారసింహస్వామి ఆలయం పాలకమండలిలో సభ్యురాలిగా సముచిత స్థానం కల్పించినందుకు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ దళిత వర్గానికి చెందిన మహిళకు ఈ అరుదైన అవకాశం కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వానికి, మరీ ముఖ్యంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రకా శ్ రెడ్డి గారికి స్థానిక ప్రజలు, దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దళితులకు కోట్ల వారి కుటుంబం ఎల్లవేళలా అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ సహకరిస్తూనే ఉన్నదని రాబోవు రోజుల్లోకూడా ఇంకా మరిన్ని అవకాశాలను దళితుల కు కల్పించగలరని దళిత సంఘాల నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన రమాదేవికి పలువురు శాలువాలు కప్పి,పూలమాలలతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్యాపిలి గ్రామానికి చెందిన ఆవుల రామకృష్ణ, సి హెచ్. బాలరంగన్న, మెట్టుపల్లి గ్రామానికి చెందిన ఆర్. శివ శంకరయ్య,ఆర్.నాగ పుల్లయ్య, హుసేనాపురం గ్రామానికి చెందిన గుండాల చంద్రశేఖర్,గుండాల జయపాల్, ఎస్. రంగాపురం గ్రామానికి చెందిన ఆర్.సి. మద్దిలేటి, ఆర్. శివ, ఆర్. బాలమద్ది, కలచట్ల గ్రామా నికి చెందిన తిమ్మ నాగేంద్ర,టి.మహేంద్ర, జలదుర్గం గ్రామానికి చెందిన ఆర్. నాగేశ్వర రావు ఆర్. ఓబయ్య, పెద్ద పూజర్ల గ్రామానికి చెందిన మిద్దె రామచంద్రుడు, ఆర్. సుధాకర్,ఆర్. భాస్కర్,సి.సుధాకర్, గార్లదిన్నె గ్రామానికి చెందిన జక్కులేరు, వెంకటాంపల్లి గ్రామానికి చెందిన ఆర్. మధు, ఆర్.భాస్కర్, ఆర్.లక్ష్మన్న.ఆర్. చిన్న రాముడు, ఆర్. నాగలక్ష్మయ్య, వై. శేషన్న,ఆర్. ప్రసాద్, వై.చిన్న నాగమద్దిలేటి,ఆర్. జయరాముడు, వై. మద్దిలేటి స్వామి,వై. నరసింహుడు, వై. సుంకన్న, ఆర్.శ్రీరాములు, ఆర్. రవి,ఆర్.వీరాంజనేయులు, ఆర్. రామచంద్ర వీరితోపాటు వెంకటాంపల్లి గ్రామ ప్రజలు మరియు వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల హక్కుల సాధనకై పోరాటం






**మాదిగల అభివృద్దే ప్రధాన లక్ష్యం**

**యండి పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.వి.రమణ**

**యండి పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి వి రమణ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు ఆధ్వర్యంలో పూర్తిస్థాయి కడప జిల్లా కమిటీ నియామకం**

**కడప ఆగస్టు 27 ప్రజా జ్యోతి** దళితుల హక్కుల సాధనకై మాదిగ దళ పోరాట సమితి (యండి పియస్)ఎందాకైన పోరాటం చేస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి సి.వి రమణ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు తెలిపారు ఈ సందర్భంగా మాదిగ దళ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు గురువారం వైఎస్ఆర్ కడప ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాదిగ దళ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పెద్దపల్లి శేఖర్ గారి ఆదేశాల మేరకు కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న అస్పృశ్యత, అంటరానితనాన్ని నిర్మూలించడానికి మా మాదిగ దళ పోరాట సమితి కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ నిర్మూలన కొరకు పాటుపడుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న దళితులకు, బలహీన వర్గాలకు అందకుండా చేస్తున్న మౌలిక సదుపాయాలను, స్మశాన వాటికలను ,భూ సమస్యల కొరకు మా మాదిగ దళ పోరాట సమితి పోరాటం చేస్తుంది అన్నారు. రాజకీయ నాయకులు దళితులను, బలహీనులను ఓట్ల బ్యాంకు గానే చూస్తుంది గానీ రాజకీయ అధికారం కొరకు కృషి చేయలేదని వారు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీ చట్టం ఉన్నప్పటికీ నిత్యం దళితులపై దాడులు, మారణ హోమాలు జరుగుతున్నాయి అన్నారు. త్వరలోనే మాదిగ దళ పోరాట సమితి ఆవిర్భావ సభ జరుగుతుందని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపాలని వారు కోరారు. అనంతరం పూర్తిస్థాయి యండి పియస్ జిల్లా కమిటీ మరియు కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలలో యండి పియస్ కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుందుపల్లి ఓబులేసు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాసులు, కడప జిల్లా కార్యదర్శి నాగరాజు, కడప జిల్లా కోఆర్డినేటర్ ఆంజనేయులు, వెంకటేశు బద్వేల్ మధుసూదన్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

# మూడు ట్రాన్స్ఫార్మర్ల చోరీ మూడు లక్షలకు పైన నష్టం









**:-పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చిన విద్యుత్ అధికారి ఏ ఈ నరసన్న**

**:-దొంగతనానికి కారణం అధికారులు అలసత్వం అంటున్న వెంకటపతి రాజు**

**కౌతాళం, ఆగస్టు 27 ప్రజా జ్యోతి** స్థానిక కౌతాళం మండలంలోని ఎరిగేరి గ్రామంలో ఉన్నటువంటి వైయస్సార్ కాలనీ నందు మూడు ట్రాన్స్ఫార్మర్లు దొంగలించబడ్డాయి కౌతాళం టిడిపి మండల నాయకులు వెంకటపతి రాజు మాట్లాడుతూ అధికారులకు పలుమార్లు తెలిపిన అలసత్వం వహించారని వృధాగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను కౌతాళంలో ఉన్నటువంటి హనుమాన్ నగర్ వైయస్సార్ కాలనీ నందు ట్రాన్స్ఫార్మర్ల విద్యుత్ స్తంభాల కొరత ఉన్నందున అటువంటి దగ్గర కనెక్షన్స్ ఇవ్వమని కోరగా అధికారులు పట్టించుకోలేదని అన్నారు. ఇలా ప్రభుత్వ సొమ్మును వృధా చేయడం ఎంతవరకు సమంజసం ఇలాంటి నిర్లక్ష్య అధికారులను తల వాళ్ళ పద్ధతి మార్చుకోమని మీడియా ముఖ్యంగా తెలియజేశారు. ఈ విషయంపై విద్యుత్ ఏఈ నరసన్న మాట్లాడుతూ కౌతాలం మండలం ఎరిగేరి గ్రామమునందు జగనన్న కాలనీలో మూడు 25 కే వి ఏ ట్రాన్స్ఫార్మర్లు నిన్నటి రోజున అనగా 26 తేది 2026 గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. వాటి విలువ సుమారు మూడు లక్షల దాకా ఉంటుంది. ఈ విషయంపై కౌతాళం పోలీస్ స్టేషన్ నందు విద్యుత్ అధికారి ఏఈ నరసన్న ఫిర్యాదు చేయడం జరిగిందని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది. దొంగలించిన వాటిని రికవరీ చేయవలసిందిగా పోలీసు వారిని కోరడం జరిగింది. పోలీసు వారు వెంటనే స్పందించి విచారణ చేపట్టారని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఎక్కడపడితే అక్కడ కనెక్షన్ ఇవ్వడానికి కుదరదని దానికంటూ ఒక ప్రాసెస్ ఉంటుందని ఎక్కడైతే ట్రాన్స్ఫార్మర్ల కొరత ఉందో అక్కడ ఒక ఎస్టిమేషన్ వేసి పై అధికారులకు నివేదిక పంపిన తర్వాత వారి ఆదేశాల మేరకు మాత్రమే మేము చేయగలమని ఇందులో మాది ఎటువంటి తప్పు లేదని పత్రికాముఖంగా తెలియజేశారు.

# చిరకాల స్వప్నం నెరవేరిన వేళ!.. శబరివారధిపై వెలుగులు!..





**వి.ఆర్.పురం,ఆగస్టు 27 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామ చంద్రా పురం,--కూనవరం మండలాలను అనుసంధానించే, శబరివారధిపై ఎన్నో ఏళ్లుగాచిరకాల స్వప్నం నెరవేరిన వేళ,చీకట్లు తొలగిపోయాయి. రాత్రివేళల్లో కనీస విద్యుత్ దీపాలులేక వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏ.ఎస్.డీ. ఎస్, సంస్థ, ఆధ్వర్యంలో వారధిపై సోలార్ విద్యుత్ దీపాలనుఏర్పాటు చేయడంతో ప్రజలకుఊరట లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు. ఏఎస్డీఎస్ గాంధీబాబు, ఆధ్వర్యంలో వారధిపై సుమారు 10 సోలార్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో గతంలో చీకటిలో ప్రయాణించాల్సిన పరిస్థితి తొలగి, ప్రస్తుతం వారధి రాత్రివేళల్లో సైతం వెలుగులతో కళకళలాడుతోంది.

**గత కొన్నేళ్లుగా!..**

గత కొన్నేళ్లుగా వారధిపై వెలుతురు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వారధిపై పశువులు సంచరించడం, అక్కడక్కడ మందుబాబులు ఉండటంతో వాహనదారులు,మహిళలు, వృద్ధులు భయాందోళనకు గురయ్యేవారు. ముఖ్యంగా రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలను, పశువులను గుర్తించలేక ఇబ్బందులు పడేవారు.

**ఈ సమస్యను గుర్తించిన ఏ.ఎస్.డీ.ఎస్,సంస్థ చైర్మన్!..**

ఈ సమస్యను గుర్తించిననిర్వాహకులు వారధిపై సోలార్ దీపాలను ఏర్పాటు చేయడంపట్ల, వరరామచంద్రాపురం, కూనవరం, ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా ముందుకువచ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా వెలుగులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, పలువురు పేర్కొన్నారు. వారధిపైవెలుగులు ఏర్పాటు కావడంతో వరరామచంద్రాపురం,--కూనవరం ప్రాంతాల ప్రజలకు రాత్రి ప్రయాణంలో భద్రత పెరగడంతో పాటు, ఎన్నోఏళ్లుగాఉన్న ప్రధాన సమస్యకు పరిష్కారం లభించినట్లయింది.

**వారధిపై సోలార్ దీపాలు!..**

వారధిపై సోలార్ విద్యుత్ వెలుగుల ప్రారంభ కార్యక్రమానికి వివిధ రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రముఖులు,ప్రజలు హాజరయ్యారు. పార్టీలకు అతీతంగా ప్రజలభద్రత, సౌకర్యంకోసం చేపట్టిన ఈకార్యక్రమాన్ని నాయకులు అభినందించారు. ఈ అద్భుతమైన కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ సర్వరాజ్,స్వీట్లు పంచిపెట్టారు. అక్కడికి చేరుకున్న ప్రతీ ఒక్కరూ శాంతోషాలు పంచుకున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ యువ నాయకులు దాట్ల సుబ్బరాజు



**కౌతాళం ఆగస్టు 27 ప్రజా జ్యోతి** కౌతాళం రామ్మూర్తి గౌడ్ మనవరాల వివాహంలో పాల్గొన్న దాట్ల సుబ్బరాజు రామ్మూర్తి గౌడ్ అండ్ సన్స్ వారి ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను కౌతాళం వైఎస్ఆర్సిపి యువ నాయకులు దాట్ల సుబ్బరాజు ఆశీర్వదించడం జరిగినది. ఈ వేడుకల్లో పాల్గొన్నందుకు రామ్మూర్తి గౌడ్ అండ్ సన్స్ కుటుంబ సభ్యులు వచ్చిన అతిథులను సత్కరించి ఎంతో ఆత్మీయంగా కుటుంబ సభ్యులందరూ వేడుకలను ఘనంగా జరిపించారు ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గణపతి రాజు కుమార్ రాజు, డాక్టర్ అప్పులు, ఎంపిటిసి రాజహమ్మద్,ఆనంద్, సత్య గౌడ్,ఉపేంద్ర గౌడ్, రాము,డ్రైవర్ లింగన్న,మూలేమాన్ నరసింహులు,ఎన్టీఆర్ నగర్ వీరేష్, సాయిబాబా, మోదిన్ సాబ్ దాట్ల యూత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన




**బాపట్ల, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి నియంత్రణకు ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972 వినియోగంపై కర్లపాలెం మండలం పేరలి హైస్కూల్ విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ, ఈగల్ ఆపరేషన్స్ ఎస్పీ ఎం. మహేశ్వరరాజు, బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఈగల్ అడ్మిన్ ఎస్పీ జి. స్వరూపారాణి ఆదేశాల మేరకు కర్లపాలెం ఎస్సై, బాపట్ల ఈగల్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, జాయింట్ ట్రైన్ ఆపరేషన్‌తో పాటు ఈగల్ విభాగం విధులు, లక్ష్యాలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక, వ్యక్తిగత నష్టాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్‌డీపీఎస్ చట్టంలోని నిబంధనలు, మాదక ద్రవ్యాల కేసుల్లో చిక్కుకుంటే ఎదురయ్యే పరిణామాలను వివరించారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. సమాచారమిచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో కర్లపాలెం ఎస్సై రవీంద్ర, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ సాదిక్, పాఠశాల హెచ్‌ఎం యు. అపర్ణ, బోధనా సిబ్బంది, బాపట్ల జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప



**కౌతాళం ఆగస్టు 27 ప్రజా జ్యోతి** కౌతాళం మండలానికి చెందిన ఈడిగ రామ్మూర్తి మనవడి వివాహ వేడుక ఉరుకుంద గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజుగారు, చౌదరి సోమన్న బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం.



**కూనవరం,ఆగస్టు27( ప్రజా జ్యోతి)** జనవిజ్ఞాన వేదిక పోలవరం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం గా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శులు తీగల. బొజ్జయ్య, పి. కన్నారావు మాట్లాడుతూ విద్యార్థులల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడ, సైన్స్ పట్ల ఆసక్తిని కల్గించడం, తార్కిక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు -2026 కార్యక్రమం జిల్లా కేంద్రంలోని 12 మండలాల్లో 8,9,10వ తరగతులకు చెందిన సుమారు 4000 మంది విద్యార్దినీ, విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాల వేడుకలో ఉత్సాహంగా హాజరయ్యారు. వివిధ పాఠశాలలో నిర్వహించిన ఈ సంబరాలల్లో ఎంతో ఆసక్తి గా పాల్గొని తమ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రదర్శించారని తెలిపారు. మండలాల వారిగా విద్యార్థులు హాజరు అడ్డతీగల -415 మంది, రాజవొమ్మంగి -612 మంది, వై. రామవరం -221 మంది, గంగవరం -172 మంది, దేవిపట్నం-143 మంది, రంపచోడవరం -500 మంది, మారేడుమిల్లి -182,చింతూరు -400, కూనవరం -500,వి. ఆర్. పురం -400,యటపాక 300 మంది విద్యార్థులు చెకుముకిలో పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

**విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి**




**వీరబల్లి ఆగస్టు 27 ప్రజా జ్యోతి** కడప పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్డికెఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు విఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి అన్నారు. వీరబల్లి మండల చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన దాదాపు 90మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 17మందికి ఆపరేషన్ అవసరమున్నట్లు ఆసుపత్రి కోఆర్డినేటర్ సంజయ్ తెలిపారు.కంటిలో శుక్లాలు ఉండి కంటి చూపు మందగించి ఆపరేషన్ అవసరం ఉన్న 17 మందిని ప్రత్యేక వాహనంలో కడప పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించామని, వారికి శుక్రవారం ఉచితంగా కాటరక్ట్ ఆపరేషన్ చేయిస్తామని, అలాగే కళ్ల చూపుతో బాధపడుతున్న 40 మందికి కళ్లద్దాలు ఉచితంగా ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి, అధ్యాపకులు ఎస్డికేఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఏఎన్ఎమ్ విద్యార్థులు,హాస్పిటల్ సిబ్బంది దేవి, పావని, కావ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# "డ్రగ్స్ పై యుద్ధంలో మేముసైతం"

**డ్రగ్స్ వద్దు బ్రో -- చదువే ముద్దు!**




**రామాపురం ఆగస్టు 27 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని ఏపీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అన్నమయ్య జిల్లా ఈగల్ మరియు శక్తి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శక్తి టీమ్ సభ్యులు మహిళలు, చిన్నారులపై నేరాలు, బాల్య వివాహాలు, పి ఓ సి ఎస్ ఓ సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈగల్ టీమ్ సభ్యులు బీడీ, సిగరెట్, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి, డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువుకు దగ్గరగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఈగల్ టోల్‌ఫ్రీ 1972 లేదా పోలీస్ 112కు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఈగల్ మరియు శక్తి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 'జన విజ్ఞాన వేదిక' చెకుముకి సైన్స్ సంబరాలు

**శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యం**

**మండల కన్వీనర్ సీతారామరాజు**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, అంతర్గత సామర్థ్యాలను వెలికితీసి, నేటి ఆధునిక సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా 'జన విజ్ఞాన వేదిక' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం మండల వ్యాప్తంగా అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ విజ్ఞాన సంబరాల్లో భాగస్వాములయ్యారు.గొల్లప్రోలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, అలాగే మాధురి విద్యాలయాల్లో జరుగుతున్న చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను జన విజ్ఞాన వేదిక ప్రతినిధుల బృందం పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరును, విద్యార్థుల స్పందనను వారు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చెకుముకి మండల కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే మూఢనమ్మకాలను దూరం చేసి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఈ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా మొత్తం 19 పాఠశాలల నుండి సుమారు 19 వేల మంది విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఈ చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొన్నారని ఆయన వెల్లడించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులను తదుపరి నిర్వహించే మండల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గొల్లప్రోలు మండల అధ్యక్షులు దాడి పద్మనాభం, మండల అధ్యక్షులు ఏలేటి నాని బాబు, యూత్ కన్వీనర్ టి. వీరమణి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జేవీవీ ప్రతినిధులు పాల్గొని పరీక్షలను విజయవంతంగా పర్యవేక్షించారు. విద్యార్థులు సైన్స్ రంగంలో రాణించి దేశ ప్రగతికి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు.

# కౌతాళం ఈడిగ రామ్మూర్తి గౌడ్ మనవడి వివాహ వేడుకల్లో పాల్గొన్న రామకృష్ణారెడ్డి

**మరియు సీనియర్ నాయకులు ఆడివప్పగౌడ్ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు,టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ మరియు తెదేపా మండల అధ్యక్షులు సురేష్ నాయుడు**





**కౌతాళం ఆగస్టు 27 ప్రజా జ్యోతి** గురువారం రోజున మంత్రాలయం నియోజకవర్గ కౌతాళం మండలం నందు కౌతాళం వాస్తవ్యులు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి సన్నిధిలో జరిగిన ఈడిగ రామ్మూర్తి గౌడ్ మనవడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామలింగన్న, కురువ వీరేష్,పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాజనంద్,తెలుగు రైతు సంఘం అధ్యక్షులు గిరి,ముఖన్న,గోట్టయ్య,రమేష్ పోతులయ్య,మహాదేవ,తాయన్న,ఈరన్న,చిరంజీవి మొదలగు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# నెల్లిపాకలో గుర్తుతెలియని యాచకుడి మృతి

**నాలుగు రోజులుగా సెంటర్‌లో తిరుగుతూ**

**విగతజీవిగా మారిన గుర్తుతెలియని వ్యక్తి**

**మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 ఏళ్లు**

**మృతదేహాన్ని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు**



**ఎటపాక, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక జాతీయ రహదారి బైపాస్ సమీపంలో గుర్తుతెలియని యాచకుడు గురువారం కాల్వలో శవమై తేలాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మతిస్థిమితం లేని ఓ గుర్తుతెలియని వ్యక్తి గత నాలుగు రోజులుగా నెల్లిపాక సెంటర్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం బైపాస్ రోడ్డు పక్కన ఉన్న మురుగు కాల్వలో సదరు వ్యక్తి విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారించారు. స్థానికుల నుంచి వివరాలు సేకరించిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి పేరు, స్వగ్రామం, బంధువుల వివరాలు ఇంకా తెలియరాలేదని, ఆచూకీ తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# బద్వేలు పట్టణంలో కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం బద్వేలు పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో కార్డాన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో బద్వేలు అర్బన్, రూరల్ సీఐలు, మైదుకూరు అర్బన్, రూరల్ సీఐలు, మైదుకూరు సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఒకరిపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. పట్టణంలోని లాడ్జీలు, రౌడీషీటర్ల ఇళ్లు, అనుమానితులను తనిఖీ చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, 112, శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని, బహిరంగంగా మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

# ఈరన్న దేవస్థానంకు విరాళం,తులాభారం, అభివృద్ధి కోసం విరాళం అందజేసిన దాతలు







**కౌతాళం ఆగస్టు 27 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ ఈరన్న స్వామి వార్ల దేవస్థానంకు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ వాస్తవ్యులు డా .విశోక్ శెట్టి శ్రీ స్వామివారి దేవాలయ అభివృద్ధి కొరకు 1,00,000/-రూపాయలు అలాగే జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండలం బోయగుడ్డం గ్రామ వాస్తవ్యులు శ్రీ మెతుకు ఓబయ్య శెట్టి మరియు శ్రీమతియమ్ శారదమ్మ శ్రీ స్వామి వారి దేవాలయ అబివృద్ధి కొరకు 51116/- రూపాయలు మరియు జోగులాంబ గద్వాల జిల్లా ఐజ వాస్తవ్యులు లేట్ ఎచ్.వీరన్న గౌడ్ శ్రీ స్వామివారి దేవాలయ అభివృద్ధి కొరకు 51116/- రూపాయలు విరాళంగా చెల్లించారు. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి వాస్తవ్యులు శ్రీ బి. విశ్వ చైతన్య శ్రీమతి లక్ష్మీ దుర్గ దంపతులు తులాభారాన్ని దేవస్థానం కు విరాళముగా ఇచ్చి ఉన్నారు. వారికి శ్రీ స్వామివారి ఆశీస్సులు లడ్డు ప్రసాదములు మరియు ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు జె.కె. మల్లికార్జున మరియు సీనియర్ అసిస్టెంట్ జి.విజయ్ కుమార్,ఆలయ ప్రధాన అర్చకులు జె. ఈరప్ప స్వామి మరియు, పాల్గొనడం జరిగినది.వారికి దేవస్థానం వారు శ్రీ స్వామి వారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు మరియు బాండ్ పేపర్ వచ్చి ప్రత్యేక దర్శనం కల్పించడం జరిగినది.

# పాఠశాలలో త్రాగునీరు కోసం ఏ విద్యార్థి ఇబ్బంది పడకూడదు.. ఉరుకుంద ఈరన్న స్వామి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శివ మోహన్ రెడ్డి



**కౌతాళం ఆగస్టు 27 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే బాపురం గ్రామంలో హై స్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి సెంటర్ కు మూడు చోట్ల పైప్లైన్ వేసి విద్యార్థులకు త్రాగునీరు అందించామని ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్,టిడిపి సీనియర్ నాయకులు శివ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా శివ మోహన్ రెడ్డి మాట్లాడుతూ త్రాగు నీరు కోసం విద్యార్థులు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతోనే దాదాపు లక్ష రూపాయలు వ్యయంతో మూడు చోట్ల కొళాయిలు వేయించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలకు మా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం శివ మోహన్ రెడ్డి చేతులు మీదుగా కొళాయిలు ప్రారంభించారు. తదనంతరం ఉరుకుంద ఆలయ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ శివ మోహన్ రెడ్డికు మరియు ఇతర నాయకులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్ రెడ్డి, రమేష్ గౌడ మరియు ప్రధానోపాధ్యాయులు మాదయ్య, మూకన్న, పంచాయతీ కార్యదర్శి మనోహర, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉసేని, రామన్న, మహేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ ఎస్ఐ జయరాములు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, రహదారి భద్రతలో భాగంగా అర్బన్ ఎస్ఐ జయరాములు ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని వాహనాలు, నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని ద్విచక్ర వాహనాలను నిలిపివేసి వివరాలు సేకరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వాహనదారులకు, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న యువకులకు ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనదారులపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జయరాములు మాట్లాడుతూ... పట్టణంలో అసాంఘిక కార్యకలాపాల నివారణకు, వాహన చోదకుల భద్రత కోసమే ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐతో పాటు అర్బన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**రాయచోటి ఆగస్టు 27 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణ ఎస్ ఎన్ కాలనీ చెక్‌పోస్ట్ సమీపం లోని శివాలయం వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి. ఈరోజు ఉదయం సుమారు 4:30 ప్రాంతంలో ఈ వ్యక్తి మదనపల్లి రోడ్డు నుంచి నడుచుకుంటూ చిత్తూరు రింగ్ రోడ్డు వైపు వెళ్తూ ఉండగా జరిగిన యాక్సిడెంట్ కారణంగా చనిపోవడం జరిగినది. ఇతని గురించి ఇంకా సమాచారము తెలియలేదు. ఇతను రాయచోటి టౌను మరియు చుట్టుపక్కల పల్లెల నుండి ఇక్కడికి వచ్చినట్లుగా తెలుస్తున్నది. ఇతని వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుంది. ఇతని గురించి సమాచారం తెలిస్తే రాయచోటి ట్రాఫిక్ సీఐ 9121100562 రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ 9703400076 నంబర్లకు సమాచారం తెలియజేయగలరు.

# కూనవరం బ్రాందీ షాపులో బ్రాండెడ్ మందు మాయం బెల్ట్ షాపులకు తరలింపు..?








**కూనవరం ఆగస్టు 27. ( ప్రజా జ్యోతి)** కూనవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ బ్రాందీ షాపులో బ్రాండెడ్ మద్యం దొరకడం లేదని, మొత్తం సరుకు బెల్ట్ షాపులకు తరలిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి.ఈ విషయంపై కూనవరం కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బత్తుల నరసింహమూర్తి స్పందిస్తూ... కూనవరం బ్రాందీ షాపులో ఓసి మందు క్వార్టర్ అడిగితే పక్క షాపులో ఉందని చెప్పారని, పక్క షాపులోకి వెళ్లి అడిగితే "మా దగ్గర హోల్ సేల్ గా బెల్ట్ షాపులకు మాత్రమే అమ్ముతున్నాము, లూస్ అమ్మము" అని నిర్మొహమాటంగా చెప్పారని ఆరోపించారు.ప్రభుత్వ షాపులో బ్రాండెడ్ మందులు అమ్మకుండా, బెల్ట్ షాపులకు తరలించి అక్కడ రూ.50 అధిక ధరకు అమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏ బ్రాండ్ కావాలంటే ఆ బ్రాండ్ బెల్ట్ షాపులో దొరుకుతుందని, కానీ ప్రభుత్వ షాపులో మాత్రం దొరకడం లేదని వాపోయారు.పేద ప్రజలు ఎక్కువ ధర పెట్టి బెల్ట్ షాపుల్లో కొనలేక ప్రభుత్వ షాపులకు వస్తుంటే, ఇక్కడ మందు లేదనడం దారుణమన్నారు.ఈ వ్యవహారంపై ఎక్సైజ్ సీఐ ఎక్సైజ్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కూనవరం బ్రాందీ షాపులపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ మరియు స్టార్టప్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం






**రాయచోటి ఆగస్టు 27 ప్రజా జ్యోతి** విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనా విధానం, సృజనాత్మకత, ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు భవిష్యత్‌లో విజయవంతమైన స్టార్టప్‌లను స్థాపించే దిశగా యువతను ప్రోత్సహించేందుకు రాయచోటిలోని శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) ఆధ్వర్యంలో " ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్టార్టప్ ఇన్సైట్స్ ఇన్స్పిరేషన్ ఇన్నోవేషన్" అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రొసొల్ మైండ్స్, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వ్యవస్థాపకులు, ఫౌండర్ అండ్ సీఈవో శ్రీ ఫయాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులకు కేవలం సాంప్రదాయ ఉద్యోగ అవకాశాలపైనే ఆధారపడకుండా, తమలోని సృజనాత్మక ఆలోచనలను గుర్తించి వాటిని వ్యాపార అవకాశాలుగా మార్చుకునేలా అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఒక అవకాశంగా భావించి, వాటికి సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న పరిష్కారాలను అందించడం ద్వారా స్టార్టప్ ఆలోచనలకు ఎలా రూపకల్పన చేయవచ్చో వివరించారు అలాగే ఒక సాధారణ ఆలోచనను ప్రాథమిక దశ నుంచి పూర్తి స్థాయి స్టార్టప్‌గా ఎలా అభివృద్ధి చేయాలి, మార్కెట్ అవసరాలను ఎలా అర్థం చేసుకోవాలి, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు మరియు సేవలను ఎలా రూపొందించాలి వంటి అంశాలపై విద్యార్థులకు మార్గదర్శకత్వం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెయ్యి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఒక మంచి ఆలోచనను ఆచరణలోకి తీసుకురావడానికి అవసరమైన ప్రణాళిక, పరిశోధన, మార్కెట్ విశ్లేషణ, టీమ్ నిర్మాణం, పెట్టుబడులు, వ్యాపార నమూనా తదితర అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ ఆలోచనలను కేవలం తరగతి గది లేదా ప్రాజెక్ట్ స్థాయిలోనే పరిమితం చేయకుండా, వాటికి వాణిజ్యపరమైన విలువను జోడించి భవిష్యత్‌లో పరిశ్రమలకు ఉపయోగపడే ఉత్పత్తులు, సేవలను అభివృద్ధి చేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌లో సాంకేతిక నైపుణ్యాలతో పాటు ఇనొవేషన్ అండ్ ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్అత్యంత కీలకంగా మారాయని కళాశాల ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్తగా ఆలోచించే సామర్థ్యం, సమస్యలను విశ్లేషించి పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఏ రంగంలోనైనా విజయవంతంగా రాణించగలరని పేర్కొన్నారు. కళాశాల బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర మాట్లాడుతూ ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ టెక్నాలజీ, ఆటోమేషన్, సాఫ్ట్‌వేర్, హెల్త్‌టెక్, ఎడ్యుటెక్ తదితర అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన సర్ స్పెషల్ అబ్జర్వర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు





**మదనపల్లె, ఆగస్టు 27 ప్రజా జ్యోతి** తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా ఓటర్ల జాబితాను పటిష్టంగా రూపొందించాలని జిల్లా సర్ స్పెషల్ అబ్జర్వర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.అన్నమయ్య జిల్లాలో జరుగుతున్న సర్ ప్రక్రియ పరిశీలన నిమిత్తం గురువారం మదనపల్లెకు విచ్చేసిన సర్ స్పెషల్ అబ్జర్వర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పట్టణంలోని జి ఆర్ టి హైస్కూల్, పప్పిరెడ్డిపల్లి పురపాలక ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న 16/164, 89/164, 93/164 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లోని డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను పరిశీలించిన ఆయన, సర్ ప్రక్రియలో గుర్తించిన మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు తదితర వివరాలకు సంబంధించిన ఫారాలను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధికి చెందిన ఓటర్ల వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఒకే ఇంటి నంబర్‌కు అధిక సంఖ్యలో ఓటర్లు నమోదై ఉన్నారా, ఫొటోలు లేని ఓటర్ల వివరాలు ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించి, అటువంటి వివరాలను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలనతో పాటు పోలింగ్ కేంద్రాల్లోని ఏర్పాట్లు, ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా జాబితాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని అధికారులకు స్పష్టం చేశారు.పట్టణ ఆరోగ్య కేంద్రం తనిఖీ అనంతరం మదనపల్లె త్యాగరాజు వీధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్ సి)ను సర్ స్పెషల్ అబ్జర్వర్ మరియు సెకండరీ హెల్త్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీ, ఐపీ సేవలు, ల్యాబొరేటరీ పరీక్షలు, రోగుల అడ్మిషన్లు తదితర అంశాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సిబ్బందిని ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై కూడా ఆరా తీశారు.ఆరోగ్య కేంద్రంలో సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీల్లో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిఎంహెచ్వో డా. శ్రీనివాసులు, డిసిహెచ్ఎస్ లక్ష్మీప్రసాద్, రెవెన్యూ అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో భారీ ప్రక్షాళన..



**కర్నూలు :** శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ ప్రక్షాళన ప్రారంభమైంది. పరిపాలనలో సమర్థత, పారదర్శకత కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను అంతర్గతంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పులు దేవస్థానం దైనందిన కార్యకలాపాల్లో మెరుగైన సమన్వయాన్ని తీసుకువస్తాయని అంచనా. నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ స్థాయిలో అంతర్గత బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. పరిపాలనలో మార్పులు, విధుల నిర్వహణలో సమన్వయం కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను స్థానికంగా అంతర్గత బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పర్యవేక్షణ స్థాయి అధికారి నుంచి అటెండర్, హెల్పర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు వివిధ కేటగిరీలకు చెందిన సిబ్బంది ఈ బదిలీల్లో ఉన్నారు.దేవస్థానం పరిపాలన సౌలభ్యం, విధుల సమర్థవంతమైన నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతర్గత బదిలీలు చేపట్టినట్లు ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఇతర విభాగాలు, స్థానాల్లోకి మార్చడంతో పరిపాలనా వ్యవస్థలో కొత్త సమీకరణాలు చోటుచేసుకోనున్నాయి.బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే సంబంధిత ఉద్యోగులు ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల నుంచి రిలీవ్ అయి, ఉత్తర్వుల్లో కేటాయించిన నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఈఓ స్పష్టం చేశారు. ఉద్యోగుల విధుల మార్పు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని అధికార యంత్రాంగం ఆదేశించింది.ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో పలు అంశాలు వివాదాలకు దారితీసిన నేపథ్యంలో తాజా బదిలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈఓ శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో ఈ బదిలీల ప్రక్రియను నిర్వహించినట్లు ఉద్యోగుల వర్గాల్లో సమాచారం వినిపిస్తోంది. మొత్తంగా 37 మంది ఉద్యోగుల స్థానిక అంతర్గత బదిలీలతో శ్రీశైలం దేవస్థానంలో పరిపాలనా వ్యవస్థలో మార్పులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ మార్పుల అనంతరం దేవస్థానం రోజువారీ పరిపాలన, ఉద్యోగుల విధుల నిర్వహణలో మరింత సమన్వయం ఏర్పడుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది..!

## జోగిని తలంటిన అధిష్టానం



**విజయవాడ :** మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత జోగి రమేష్ కుటుంబ వివాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. కుటుంబ కలహాలను, వైవాహిక సమస్యలను నేరుగా పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ ద్వారా బయటపెట్టి, దానికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేయడంపై వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు. వ్యక్తిగత తప్పులను లేదా కుటుంబ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పార్టీ ప్లాట్‌ఫామ్‌ను వాడుకోవడం వల్ల వైఎస్సార్‌సీపీ ఇమేజ్ తీవ్రంగా దెబ్బతింటోందని తాడేపల్లి వర్గాలు భావిస్తున్నాయి.వివాదం ముదిరి జోగి రమేష్ కోడలు మేఘన స్వయంగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడటంతో ఈ వ్యవహారం మరింత సున్నితంగా మారింది. అత్తారింట్లో తనకు జరిగిన అన్యాయాన్ని, వేధింపులను వివరిస్తూనే.. న్యాయం కోసం సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసినా ఫలితం లేకపోయిందని, జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి కూడా అవకాశం దక్కలేదని ఆమె బహిరంగంగా వెల్లడించడం పార్టీకి మింగుడుపడటం లేదు. సమాజంలోనూ, చట్టపరంగానూ ఇలాంటి సున్నితమైన కుటుంబ వ్యవహారాల్లో సాధారణంగా బాధితురాలిగా నిలిచే మహిళల వైపే ప్రజా సానుభూతి ఎక్కువగా ఉంటుంది. పైగా, బయటపడిన వీడియోలు కొన్నే, అసలు ఆధారాలు ఇంకా చాలా ఉన్నాయి అని మేఘన హెచ్చరించడంతో ఇది పార్టీకి మరింత డ్యామేజ్ తెచ్చిపెడుతుందనే భయం వైఎస్సార్‌సీపీలో మొదలైంది.ఆరోగ్యపరమైన, వైవాహికపరమైన వైఫల్యాలు తెలిసి కూడా పెళ్లి చేసి జీవితాన్ని నాశనం చేశారనే ఆరోపణలతో పాటు, మత విశ్వాసాలు, కట్న వేధింపుల వ్యవహారాలను కూడా బయటకు లాగడం వల్ల ప్రతిపక్షాలకు మంచి రాజకీయ అస్త్రం దొరికినట్లయింది. ఓవైపు జగన్ సహా పార్టీ కీలక నేతల పేర్లను ఈ వివాదంలోకి లాగడం, మరోవైపు మతపరమైన అంశాలు ప్రజల్లోకి వెళ్లడం పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే జోగి తీరుపై జగన్ అసహనంతో ఉన్నట్లుగా చెబుతున్నారు.ఈ పరిణామాలన్నింటినీ తీవ్రంగా పరిగణించిన వైఎస్సార్‌సీపీ నాయకత్వం.. జోగి రమేష్‌ను హెచ్చరించినట్లు సమాచారం. వ్యక్తిగత లే, కుటుంబ సంక్షోభాలకు వైఎస్సార్‌సీపీకి చుట్టవద్దని న, పార్టీ పేరును ఈ వ్యవహారంలోకి లాగవద్దని తాడేపల్లి ప్యాలెస్ నుంచి కఠిన ఆదేశాలు వెళ్లినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. లీగల్‌గానూ, వ్యక్తిగతంగానూ తేల్చుకోవాల్సిన సమస్యలను రాజకీయంగా మార్చవద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. వీలైనంత త్వరగా వివాదాన్ని ముగించుకోవాలని ఆదేశించినట్లుగా చెబుతున్నారు

## ఉత్తరాంధ్రలో రియల్ జోరు

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్ర పారిశ్రామిక కేంద్రమైన శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పైడిభీమవరం, ఎచ్చెర్ల బెల్ట్‌లో స్థిరాస్తి వ్యాపారం మళ్లీ వేగం పుంజుకుంది. జాతీయ రహదారి అనుసంధానంతో ఉన్న ఈ కారిడార్‌లో ఫార్మా రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల విస్తరణ పనులు ఊపందుకోవడంతో నివాస స్థలాలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. పారిశ్రామిక వేత్తలు, కంపెనీల ఉద్యోగులతో పాటు స్థానిక ఇన్వెస్టర్లు ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుండటంతో లేఅవుట్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.పైడిభీమవరం పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటిది కావడంతో అక్కడ పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు, టెక్నీషియన్లకు శాశ్వత నివాసాలు కల్పించే దిశగా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు సరికొత్త వెంచర్లను అందుబాటులోకి తెస్తున్నాయి. వీటికి తోడు ఎచ్చెర్ల పరిసర ప్రాంతాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంతో పాటు పలు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు కొలువై ఉండటంతో ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ అండ్ ఇండస్ట్రియల్ హబ్‌గా రూపాంతరం చెందింది. ఈ విద్యా, పారిశ్రామిక వాతావరణమే ఇక్కడ హౌసింగ్ లేఅవుట్ల విక్రయాలు పుంజుకోవడానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది.మరొకవైపు విశాఖపట్నం-భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కారిడార్ ప్రభావం శ్రీకాకుళం జిల్లా సరిహద్దుల వరకు విస్తరించడంతో ఇక్కడ భూముల విలువలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో జాతీయ రహదారికి ఇరువైపులా విఆర్డిఎ అనుమతులు పొందిన లేఅవుట్లు పెద్ద ఎత్తున రూపుదిద్దుకుంటున్నాయి. తక్కువ ధరకే ప్లాట్లు దొరకడం, భవిష్యత్తులో మంచి రాబడి ఇచ్చే అవకాశం ఉండటంతో మధ్యతరగతి గృహ కొనుగోలుదారులు ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ప్రాధాన్యతనిస్తున్నారు.ముగింపుగా చూస్తే, పైడిభీమవరం-ఎచ్చెర్ల పారిశ్రామిక కారిడార్ శ్రీకాకుళం జిల్లాలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న స్థిరాస్తి కేంద్రంగా మారుతోంది. ప్రభుత్వం కూడా ఈ కారిడార్‌లో రవాణా వసతులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుండటంతో రాబోయే రోజుల్లో ఇక్కడ నివాస గృహాల నిర్మాణాలు మరింత ఊపందుకుంటాయని, ఇది జిల్లా ఆర్థిక పురోగతికి మరింత తోడ్పడుతుందని స్థానిక స్థిరాస్తి నిపుణులు విశ్లేషిస్తున్నారు.


# డిసెంబరులో లెగసీ



డిసెంబరులో విశ్వక్ సేన్ 'లెగసీ' థియేటర్స్‌కి రానుంది. విశ్వక్ సేన్ హీరోగా సాయి కిరణ్ దైదా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'లెగసీ'. ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్న్తున్నారు. యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్ రెడ్డి దైదా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కొత్త షెడ్యూల్ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గురువారం ప్రారంభమైంది. విశ్వక్ సేన్ పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. "మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో నెల రోజుల షెడ్యూల్ ప్లాన్ చేశాం. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం అంశాలతో సాగే ఈ కథలో ఒక వారసుడు ప్రమాదకరమైన ప్రపంచంలోకి అడుగుపెడతాడు. అతను తన తండ్రి గతానికి సంబంధించి దాగి ఉన్న నిజాలను ఎదుర్కొంటూ, శక్తివంతమైన ప్రత్యర్థులతో పోరాడుతూ తనపై పడిన వారసత్వపు భారాన్ని మోసే పరిస్థితిని ఎలా ఎదుర్కొన్నాడు? అన్నదే ఈ సినిమా కథనం" అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత.

# దసరా కానుకగా 'రణబాలి'

1854-1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పీరియాడిక్ పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. వివాహానంతరం అగ్ర కథానాయకుడు దేవరకొండ విజయ్, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం విడుదల తేదీని గురువారం మేకర్స్ ప్రకటించారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 16న 'రణబాలి' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో విజయ్ దేవరకొండ చేతిలో కత్తితో ఫెరోషియస్‌గా కనిపిస్తున్నారు. ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: ప్రమోద్ తమ్మినేని, కెమెరా: నీరవ్ షా, జిష్ణు భట్టాచర్జీ, సంగీతం: అజయ్-అతుల్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిల్మ్స్.






# ఫోర్బ్స్ కవర్‌పై అల్లు అర్జున్..

## అరుదైన ఘనత దక్కించుకున్న టాలీవుడ్ యువ హీరో

## వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100మందిలో బన్నీ

'పుష్ప' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ మరో అరుదైన ఘనతను సాధించారు. భారతదేశంలో వివిధరంగాల్లో ప్రభావం చూపిన 100మంది సెలబ్రిటీలతో రూపొందించిన ఫోర్బ్స్ ఇండియా 'షో స్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్‌పేజీపై ఆయన చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'సినిమా విజయానికి కథే ప్రధానం. ఏ భాషా చిత్రానికైనా అదే సూత్రం వర్తిస్తుంది. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు. ఆర్టిస్టుల స్టార్‌డమ్, ఇమేజ్ కంటే కథలో కొత్తదనం సినిమా విజయాన్ని నిర్ణయిస్తుంది' అని అల్లు అర్జున్ అభిప్రాయపడ్డారు. ఫోర్బ్స్ ఇండియా ప్రతీ ఏటా విడుదల చేసే ఈ జాబితాలో ఈసారి అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్‌బచ్చన్, మోహన్‌లాల్, రజనీకాంత్, రామ్‌చరణ్, షారుఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, అక్షయ్‌కుమార్, ఏఆర్ రెహమాన్, దుల్కర్ సల్మాన్, రణ్‌వీర్‌సింగ్, రిషబ్‌శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనారనౌత్ తదితరులు ఉన్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఇమేజ్ ను పక్కనబెడితే కనక వర్షమే!

ఒకప్పుడు సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే భారీ బడ్జెట్లు, వందల కోట్ల వ్యయంతో కూడిన విజువల్ ఎఫెక్ట్స్, స్టార్ హీరోల ఇమేజ్ మాత్రమే సరిపోతాయని భావించేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ ప్రేక్షకుల అభిరు చి కూడా మారుతోంది. ప్రస్తుతం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడానికి భారీ హంగులు మాత్రమే సరిపోవని, తెరపై కనిపించే కథలో బలం ఉండాలని చిత్ర పరిశ్రమ స్పష్టంగా గ్రహిస్తోంది. ఈ కొత్త ట్రెండ్‌కు నిదర్శనంగా ఇటీవలి కాలంలో వచ్చిన అనేక సినిమాలు నిలుస్తున్నాయి. స్టార్ ఇమేజ్‌ను నమ్ముకోకుండా విభిన్నమైన కథాంశాలతో వస్తోన్న చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద భారీ ఆదరణ లభిస్తోంది.



సమంత ప్రధాన పాత్రలో రిలీజ్ అయిన -మా ఇంటి



బంగారం-, అఖిల్ అక్కినేని నటించి -లెనిన్-, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన -కొరియన్ కనకరాజు-, మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం -ఇరుముడి- వంటి ప్రాజెక్ట్‌లు కొత్త కోణానికి అద్దం పడుతున్నాయి. ఈ చిత్రాలన్నీ సాధారణ ఇమేజ్ హంగులకు దూరంగా పూర్తిగా కంటెంట్ ... పాత్రల చుట్టూ తిరిగే కథాంశాలతో రూపుదిద్దుకున్నాయి. స్టార్ హీరోల ఇమేజ్, భారీ మార్కెట్ సమీకరణాలను పక్కన పెట్టి దర్శకుని విజన్‌ను నమ్మి చేసిన చిత్రాలివి. ప్రేక్షకులు కూడా రొటీన్ కమర్షియల్ ఫార్ములాను పక్కన పెట్టి కొత్తదనం ఉన్న కథలను ఎప్పుడూ ఆదరిస్తారని ఈ చిత్రాల ఫలితాలో మరోసారి నిరూపితమవుతోంది.ఇతర భాషల ప్రేక్షకులు సైతం బలమైన కంటెంట్ ఉన్న తెలుగు చిత్రాలకు బ్రహ్మరథం పడుతున్నారని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. భాషా భేదాలతో సంబంధం లేకుండా ఎమోషనల్ కనెక్ట్ ఉన్న సినిమాలను గ్లోబల్ ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటున్న తీరు అద్భుతంగా ఉంది. దీంతో నిర్మాతలు కూడా భారీ బడ్జెట్ రిస్క్‌ల కంటే కంటెంట్ బేస్డ్ సినిమాల వైపు మొగ్గు చూపడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇది తెలుగు పరిశ్రమ పరిధిని మరింత విస్తృతం చేస్తోంది.నటీనటులు కూడా రెగ్యులర్ ఇమేజ్ ట్రాప్ నుంచి బయటపడి విలక్షణమైన పాత్రలు చేయడానికి ఈ ట్రెండ్ ఎంతగానో దోహదపడుతోంది. ప్రయోగాత్మక చిత్రాలు సైతం కమర్షియల్‌గా మంచి విజయాలను నమోదు చేయొచ్చ ని నిరూపితమవుతుండటంతో దర్శక నిర్మాతల్లో కొత్త ఉత్సాహం వెల్లువెత్తుతోంది. భవిష్యత్ లో కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల హవా మరింత ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఇమేజ్ కంటే కంటెంటే రాజు అనే నిజాన్ని టాలీవుడ్ మరోసారి బలంగా చాటి చెబుతోంది.భారీ బడ్జెట్ల ప్రయోగాలు విఫలమైన చోట బలమైన కథాంశాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఈ సరికొత్త ధోరణి ఇండియన్ సినిమా స్థాయిని మరింత పెంచి భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు రావడానికి బాటలు వేస్తోందనడంలో

మృణాల్ ఠాకూర్ ఆకర్షణీయమైన ఎరుపు రంగు క్రాప్ టాప్ మరియు గులాబీ రంగు స్కర్ట్‌లో



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,